ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

పల్నాడు జిల్లా వార్తలు

5

శుక్రవారం 23 ఫిబ్రవరి 2024





కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వరస్వామి దేవస్థానం



కొల్లిపర మండలంలో ఒడ్డు వెంటే నీరు బయటకు వచ్చేలా 11 అడుగుల పైగా లోతులో ఇసుక తవ్వేస్తున్న చిత్రం

ఇసుక.. మస్కా

- తవ్వకాలు ఆగిందే లేదు
- అడ్డే లేకుండా అక్రమాలు
- బ్యారేజీకి దిగువన రెట్టింపైన తవ్వకాలు
- కలెక్టర్ల పర్యటన తర్వాత మరింత విచ్చలవిడిగా..
- నేటికీ అమరావతి, అచ్చంపేట, క్రోసూరుల్లో క్వారీయింగ్
- యంత్రాలు వినియోగించడం లేదని అబద్ధపు నివేదికలు
- ఉపగ్రహ చిత్రాలను అందించి కౌంటర్ ఇచ్చిన కమిటీ

గుంటూరు, తెనాలి, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ కొరడా ఝళిపించిన, స్వయానా జిల్లా కలెక్టర్లే రీచ్‌లపై దాడులు చేసినా, ఇసుక అక్రమ తవ్వకాలు మాత్రం అడ్డుకట్టే పడలేదు. యంత్రాలతో తవ్వకూడదని, భారీ వాహనాలను నదిలో దింపకూడదనే నీటి ప్రవాహాలకు దగ్గరలో కాని నీరు బయటపడేంతగా కానీ ఇసుక తవ్వకూడదనే నిబంధనలను, వాల్టా చట్టం ఆదేశిస్తున్న ఎక్కడా నిబంధనలు అమలుకే నోచుకోకుండా పోతోంది. భారీ యంత్రాలు పెట్టి పది నుంచి 15 అడుగుల లోతు తీస్తూ ఇసుకను తవ్వేస్తూ భూగర్భ జలాలకు ముప్పు ఏర్పడేలా చేస్తుంటే మరోపక్క అనుమతులు ఒక చోట ఉంటే వారి ఇష్టం వచ్చిన తవ్వేస్తూ అడ్డగోలు ఇసుక క్వారీయింగ్‌కు తెగబడుతున్నారు. ఇంత దారుణాలు ఇసుక రీచ్‌లలో బహిరంగంగానే జరుగుతున్నా రెవెన్యూ, పోలీసు శాఖలు కానీ హద్దులు నిర్ణయించి తవ్వకాలు పర్యవేక్షించాల్సిన మైనింగ్ శాఖ కానీ కన్నెత్తి కూడా చూడటం లేదంటే అధికార పార్టీ నేతల దందా ఏ మేర కొనసాగుతుందో అర్థమవుతుంది. ప్రకాశం బ్యారేజీ దిగువన గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలో కేవలం మూడు చోట్లే ఇసుక రీచ్‌లకు అనుమతులు ఇస్తే మరో ఆరుచోట్ల అనధికారికంగా తవ్వకాలు జరిపిస్తున్నారు. పాతూరు, పెదకొండూరు, వల్లభాపురం, మున్నంగి, బొమ్మువానిపాలెం, గాజుల్లంక, జువ్వలపాలెం, పెనుమూడి రేవుల దగ్గర ఇసుకను విచ్చవిడిగా తవ్వేస్తున్నారు. ఇటీవల రెండు జిల్లాల కలెక్టర్లు కొల్లూరు మండలం జువ్వలపాలెం, కొల్లిపర మండలంలో రీచ్‌లను పరిశీలించిన సంగతి తెలిసిందే. కలెక్టర్ వచ్చిన సమయంలో కొన్ని గంటలు మాత్రమే ఇసుక తవ్వకాలు నిలిపి వేసి రీచ్‌ల నుంచి కలెక్టర్‌లు అడుగు బయట పెట్టిన వెంటనే మళ్లీ అక్రమ తవ్వకాలను యధావిధిగా కొనసాగించారు. ఎక్కడా ఆపిన దాఖలాలే లేవు. తాజాగా మరో 10 రీచ్‌లకు మైనింగ్ శాఖ అనుమతులు ఇచ్చింది. సర్వే నెంబర్ల ప్రకారం ఎంత ఇసుక తియ్యాలనే పరిమాణాన్ని కూడా నిర్ణయించింది. ప్రస్తుతం కేటాయించిన రీచ్‌ల సర్వే నెంబర్లలో ఇసుక తవ్వకాలు జరపాలంటే మరో వారం పది రోజులు అన్ని అనుమతులు సమయం పడుతుంది. అయితే ఇప్పుడు కొత్తగా ఇచ్చిన రీచ్‌లలో కొన్ని రీచ్‌లు ఇప్పటికే ఇసుక తవ్వేసి ఉండటం విశేషం. టన్ను నుంచి రెండు టన్నులు పైగా ఒకేసారి ఇసుకను తవ్వగలిగే బొచ్చెలు ఉన్న పొక్లెయిన్లతో ఇసుక తోడేస్తుంటే నదీ అడుగు ఉన్న నీరు కూడా బయట పడి భూగర్భ జలాలకు ముప్పు ఏర్పడుతూనే ఉంది.

తులు పెట్టుకుని విచ్చలవిడిగా ఇసుకను తరలించే స్తున్న పరిస్థితులు కూడా ఉన్నాయి. బొమ్మువానిపాలెం, చిలుమూరు, జువ్వలపాలెం ప్రాంతాల్లో ఏ అనుమతులు లేకపోయినా బుసక తవ్వకాలు జరుగుతున్నా యంటూ అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు, ఇసుక, బుసక తరలింపు అక్రమాలకు పాల్పడుతున్నారు. ఎన్‌జీటీ ఉత్తర్వులు, కలెక్టర్ల ఆకస్మిక తనిఖీలతో ఇప్పటికైనా ఇసుక అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట పడుతుందని కృష్ణా పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు ఆశపడితే ఎక్కడా వీటికి అడ్డుకట్ట పడలేదు. కలెక్టర్ల తనిఖీలకు ముందు జరిగిన తవ్వకాలకు రెట్టింపు చేసి మరీ అక్రమ తరలింపులకు తెగబడుతుండటం విశేషం.

కొల్లిపర, మంగళగిరి మండలాల పరిధిలో రైతులు, స్థానికులు నీటి ఇబ్బందులతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎండ వేడి పెరుగుతుండటం, రానున్నది వేసవి కావడంతో భూగర్భ జలాలు మరింత అడుగంటి పోతే గుక్కెడు నీరు తాగడానికి అవస్థలు పడాల్సిందేనని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. మరోపక్క జగనన్న కాలనీలకు మెరకలు తోలేందుకు గడిచిన రెండేళ్ల నుంచి బుసక కోసం అనుమ



జీసీకేసీ పేరుతో ఇస్తున్న బిల్లు

సుప్రీంకోర్టు తీర్పుపై ఉత్కంఠ

ఎన్‌జీటీ ఆదేశాల మేరకు ఇటీవలే రెండు జిల్లాల కలెక్టర్లు వారి పరిధిలో ఇసుక రీచ్‌లకు వెళ్లారు. ఆ సమయంలో కొంతమంది సిబ్బంది ముందుగానే వారికి సమాచారం ఇచ్చి యంత్రాలను కనిపించకుండా చేశారు. దాంతో ఇసుక తవ్వకాలు అంతా సవ్యంగా సాగుతున్నట్లు కలెక్టర్లు నివేదికలను ఎన్‌జీటీకి సమర్పించారు. రెండు జిల్లాల్లో ఎక్కడా ఇసుక తవ్వకాలు అనుమతులకు విరుద్ధంగా జరగడం లేదని, యంత్రాలు అసలే వాడటం లేదని వారిచ్చిన నివేదికల్లో పేర్కొన్నారు. అయితే కేంద్ర పర్యావరణ అటవీశాఖ కమిటీ మాత్రం యంత్రాలను వినియోగిస్తున్నారని, అనుమతుల్లేని చోట్ల తవ్వుతున్నారని పేర్కొన్నది. కలెక్టర్ల నివేదికలు అవాస్తవమని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ కమిటీ పేర్కొన్నది. రీచ్‌ల వద్దనే టన్నుకు రూ.475 వసూలు చేస్తున్నారు. ఒక్కో రీచ్ నుంచి నిత్యం వెయ్యి నుంచి 2 వేల టన్నుల వరకు ఇసుకని యంత్రాల ద్వారా తీస్తున్నట్లు నివేదించింది. ఉపగ్రహం ద్వారా ఇసుక అక్రమ తవ్వకాలకు సంబంధించి సేకరించిన చిత్రాలను ఎన్‌జీటీకి సమర్పించింది. ఈ నేపథ్యంలో ఈ కేసుపై తుది తీర్పుని సుప్రీంకోర్టు విచారణ జరిపి ఇవ్వనున్నది. దీంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. సుప్రీంకోర్టు కనుక శాస్త్రీయ ఆధారాలు, కేంద్ర కమిటీ నివేదికలను పరిగణనలోకి తీసుకుంటే అధికారులకు చిక్కులు తప్పవన్న అభిప్రాయం వ్యక్తమౌతున్నది.

అక్రమాలు కోకొల్లలు..

ప్రకాశం బ్యారేజ్ ఎగువున గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో పలుచోట్ల ఇసుక అక్రమ తవ్వకాలు నేటికీ కొనసాగుతోన్నాయి. అమరావతి మండలం వైకుంఠపురం రీచ్ వద్ద ఎలాంటి పర్యావరణ అనుమతులు లేవు. దిడుగు, పొందుగల రీచ్‌లకు ఈసీ అనుమతులు ఉన్నప్పటికీ అక్కడ ఎలాంటి యంత్రాలు వినియోగించరాదు. అయితే అక్కడ ఎప్పుడు వెళ్లి చూసినా భారీ ఎక్స్‌కవేటర్లతో లారీలు, ట్రక్కుల్లోకి ఇసుక లోడింగ్ జరుగుతుంటుంది. వైకుంఠపురం రీచ్‌లో ఇసుక నీటిలో ఉంటుంది. ఈ కారణంగా నాణ్యత ఎక్కువగా ఉంటుండటంతో డిమాండ్ అధికంగా ఉన్నది. దీంతో ఇక్కడ డ్రెడ్జర్లు, ఎక్స్‌కవేటర్లతో ఇసుకని తోడేస్తున్నారు. తుళ్లూరు మండలం రాయపూడిలో మూడు రోజుల క్రితం ఇసుక తవ్వకాలు చేపట్టగా టీడీపీ నాయకులు వెళ్లి అడ్డుకోవడంతో అక్కడ తాత్కాలికంగా ఇసుక తవ్వకాలు నిలిచాయి. పల్నాడు జిల్లా అచ్చంపేట మండలంలో కోనూరు, అంబడిపూడిలో కలిపి మొత్తం ఆరు చోట్ల మాత్రమే ఈసీలున్నాయి. కోగంటివారిపాలెం, కస్తల, చామర్తి, కొత్తపల్లిలోనూ ఇసుక తవ్వకాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. 200 ఎక్స్‌కేవేటర్లు పెట్టి కోగంటివారిపాలెంలో నిత్యం 100 లారీలకు పైగా ఇసుకని తోడేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

నిధుల్లేవ్

- సంక్రాంతి.. కొండవీడు ఉత్సవాలకు నిధులు
- వీటికి రూ.40 లక్షలకు పైగా ఖర్చు
- కోటప్పకొండ తిరునాళ్లకు నిధులు లేవట..!
- తిరునాళ్ల ఏర్పాట్లకు పంచాయతీల నుంచి వసూళ్లు
- రాష్ట్ర పండుగ హోదాతో సరిపుచ్చుతున్న ప్రభుత్వం
- ఏటా తిరునాళ్ల ఏర్పాట్లకు నిధుల తంటా

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

సంక్రాంతి సంబరాలు.. కొండవీడు ఉత్సవాలకు లక్షలు ఖర్చు చేశారు. నెల రోజుల వ్యవధిలో ఈ రెండింటికి దాదాపు రూ.40లక్షల ప్రభుత్వ నిధులను వెచ్చించారు. వీటికి నిధులు విడుదల చేసిన అధికారులు కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లకు నిధులు లేవని చెబుతుండటం వారి చిత్తశుద్ధిని తెలియజేస్తోంది. కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వర స్వామి సన్నిధిలో మహాశివరాత్రి సందర్భంగా 8న జరగనున్న తిరునాళ్లకు దేశ నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు. తిరునాళ్లకు రాష్ట్ర పండుగ హోదా కల్పిస్తున్న ప్రభుత్వం నిధుల విడుదలను విస్మరిస్తోంది. గత ఐదేళ్లుగా ఇదే పరిస్థితి నెలకొంది. ఏర్పాట్లకు చందాలపైనే ఆధారపడాల్సివస్తోంది. తిరునాళ్ల ఏర్పాట్ల కోసం జిల్లాలోని పంచాయతీ నుంచి వసూలుకు కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశాలు జారీ చేశారు. అసలే నిధుల లేమితో గ్రామాల్లో పనులు చేయలేని పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో తిరునాళ్ల భారాన్ని పంచాయతీలపై మోపడాన్ని కొందరు సర్పంచ్‌లు వ్యతిరేకిస్తున్నారు.

నిధుల దుబారా..

సంక్రాంతి సంబరాలు, కొండవీడు ఉత్సవాల పేరుతో లక్షల్లో ప్రభుత్వ నిధులను ఖర్చు చేశారు. కొందరు అధికారులు వారి కోర్కెలు తీర్చుకొనేందుకే వీటిని నిర్వహించారన్న విమర్శలు న్నాయి. కేవలం నృత్యాల కోసం నిధులు దుబారా చేశారన్న ఆరోపణలు కూడా వచ్చాయి. గత రెండేళ్లుగా సంక్రాంతి సంబరాలకు రూ.20లక్షల నుంచి రూ.25 లక్షల వరకు ఏటా ఖర్చు చేశారు. అలాగే కొండవీడు ఉత్సవాలకు లక్షల్లో నిధులు వెచ్చించారు. ఏ నిధులు విడుదల చేశారన్న అంశంపై నేటివరకు వెల్లడించలేదు. దీంతో ఆయా కార్యక్రమాల నిర్వహణలో పారదర్శకత లేదన్న ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా ఆ ఈవెంట్‌లకు ఎంత ఖర్చు చేశారన్న అంశాన్ని వెల్లడించాలన్న వాదన కూడా వినిపిస్తోంది. ఈ నిధులను విడుదల చేయడంలో కృషి చేసిన అధికారులు తిరునాళ్లకు మాత్రం నిధులు సమకూర్చే విషయంలో వారికి చిత్తశుద్ధి కొరవడిందన్న విమర్శలున్నాయి.

వీఐపీల బస్సులకు నిధులు చెల్లిస్తామని హామీ

తిరునాళ్లకు వచ్చే వీఐపీల సేవలో అధికారులు తరిస్తున్నారు. వీరికి ఏర్పాట్లు చేయడానికి ఇస్తున్న ప్రాధాన్యం సామాన్య భక్తులకు ఇవ్వడం లేదన్న విమర్శలున్నాయి. వీఐపీలను ఉచితంగా కొండ దిగువ నుంచి దేవస్థానానికి తరలించేందుకు ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు అయ్యే డబ్బు చెల్లించిన అధికారులు భక్తులకు ఏర్పాట్ల విషయంలో నిధులు కేటాయించకుండా మిన్నకుండటం గమనార్హం. డబ్బు చెల్లించందే బస్సులు ఏర్పాటు చేయలేమని ఆర్టీసీ తేల్చి చెప్పింది. దీంతో బస్సులు ఏర్పాటు చేయండి డబ్బు చెల్లిస్తామని సదరు అధికారి తిరునాళ్ల సమీక్షా సమావేశంలో వెల్లడించారు. తిరునాళ్ల ఏర్పాట్ల నిధులపై సమావేశంలో చర్చ జరగకపోవడం గమనార్హం. అయితే కొండ దిగువున పారిశుధ్య పనులకు పంచాయతీలు, మండల పరిషత్‌ల నుంచి రూ.14.45 లక్షలు వసూలు చేసేందుకు కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే గత ఏడాది పంచాయతీల నుంచి రూ.5 లక్షలు వసూలు చేసినట్టు సమావేశంలో పంచాయతీ అధికారి వెల్లడించారు. అయితే ఈ ఏడాది రూ.14.45 లక్షలు వసూలుకు ఉత్తర్వుల విడుదలపై చర్చ జరుగుతోంది. మైనర్ పంచాయతీలు రూ.10వేలు, మేజర్ పంచాయతీలు రూ.20వేలు, మండల పరిషత్‌ల నుంచి రూ.50 వేలు తిరునాళ్ల కోసం చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఏసీని సెలవులో పంపించారు..

కోటప్పకొండ దేవస్థానంలో అధికార పార్టీ జోక్యం అధికమైంది. సదరు నేతలు అనుమతిస్తేనే ఇక్కడ విధులు నిర్వహించాల్సిన దుస్థితి. దేవస్థానాన్ని ఏసీ క్యాడర్‌కు అప్‌గ్రేడ్ చేశారు. ఏసీని విధుల్లో చేరకుండా అధికార పార్టీ నేతలు అడ్డుకున్నారు. సెలవులో వెళ్లాలని, తిరునాళ్ల తర్వాత వచ్చి విధుల్లో చేరాలని ఏసీని హెచ్చరించారు. దీంతో సెలవులో ఏసీ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి వెళ్లారు. ఇన్‌చార్జ్ ఈవో జి.శ్రీనివాసరెడ్డి కొనసాగుతున్నారు. ఈవో కూడా నిబంధనలు పాటించకుండా విధుల్లో కొనసాగుతుండటం గమనార్హం. ఏసీ విధుల్లో చేరితే తిరునాళ్ల కొనుగోళ్లలో అవకతవకలకు అవకాశం ఉండదనే ఉద్దేశ్యంతోనే ఆయనను సెలవులో పంపించి వేశారన్న ఆరోపణలున్నాయి. ఏ సరుకులు ఎంతకు కొనుగోలు చేస్తున్నారన్న అంశాన్ని బహిర్గతం చేయడంలేదు. ఇప్పటికైనా సరుకులు, ఇతర సామాగ్రి కొనుగోళ్లకు సంబంధించిన రేట్లను అధికారికంగా వెల్లడిస్తే అపోహలు, ఆరోపణలకు తావుండదు. దేవస్థానం కోసం చేస్తున్న సామాగ్రి రేట్ల వెల్లడించేందుకు ఈవో స్పందిస్తారా?, ఆరోపణలకు బలం చేకురుస్తారో వేచి చూడాలి.

ఐదేళ్లుగా తిరునాళ్లకు నిధులు ఇవ్వని ప్రభుత్వం

తిరునాళ్లకు గత ఐదేళ్ల నుంచి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయడంలేదు. కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాలు ఏటా తిరునాళ్లకు రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షలు వసూలు విడుదల చేశాయి. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఒక్క తిరునాళ్లకు కూడా ప్రత్యేకంగా నిధులు విడుదల చేయకపోవడం గమనార్హం. ఈ ఏడాది కూడా ఇప్పటివరకు నిధుల ఊసే ప్రభుత్వం ఎత్తలేదు. తిరునాళ్ల ఏర్పాట్లకు ఈసారి కూడా పూర్తిగా చందాలపైనే ఆధార పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఒకటి కల్లా పంచాయతీలు ఉత్తర్వుల్లో పేర్కొన్నా విధంగా కొండకావూరు పంచాయతీ ఖాతాకు జమ చేయాలని ఉత్తర్వుల్లో తెలిపారు. తిరునాళ్లలో పారిశుధ్య పనుల కోసం పంచాయతీల నుంచి నిధులు సేకరిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి విజయభాస్కరరెడ్డి తెలిపారు. పంచాయతీల నుంచి 20 ఏళ్లుగా నిధులు సమకూర్చునట్టు చెప్పారు.



పెయింటింగ్ పనులు జరుగుతున్న దృశ్యం



అసంపూర్తిగా నిలిచిన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణం



బాలికను పరామర్శిస్తున్న జనసేన నాయకులు గాదె వెంకటేశ్వరరావు, సయ్యద్ జిలానీ తదితరులు

వలంటీర్ అఘాయిత్యంపై చోద్యం

- శ్రీకాంత్‌రెడ్డిని కాపాడుతున్న పోలీసులు
- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్
- ఆస్పత్రిలో బాలికను పరామర్శించిన జనసేన నేతలు
- ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని కనపర్తి డిమాండ్


నరసరావుపేట, నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 22: పాలపాడులో వలంటీర్ పిట్టు శ్రీకాంత్‌రెడ్డి భయభ్రాంతులకు గురిచేస్తున్నా పోలీసులు చోద్యం చూస్తున్నారని, బాలికపై అఘాయిత్యం చేసిన అతడ్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారని జనసేన, టీడీపీ నాయకులు ఆరోపించారు. వలంటీర్ శ్రీకాంత్‌రెడ్డి చేతిలో వేధింపులకి గురై పురుగుల మందు తాగి నరసరావుపేట ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలికను గురువారం జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు పరామర్శించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ శ్రీకాంత్‌రెడ్డి తీరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలికే ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. ప్రతిభ కల్గిన బాలికను చదువు మానిపించాల్సి వచ్చిందంటే వలంటీరు వేధింపులు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతాయన్నారు. వలెంటీర్లు ముసుగులో జరుగుతున్న అరాచకాలు గురించి గతంలో జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ మాట్లాడితే ప్రభుత్వం కేసు పెట్టిందని, ఇప్పుడు వారంతా ఏమి సమాధానం చెప్తారన్నారు. వలంటీర్ చేసిన పని కప్పిపుచ్చుకోవడం కోసం పిల్లలు ప్రేమించుకున్నారని వీడియో పెట్టారన్నారు. వలంటీర్లు నా సైన్యం అని చెప్తున్న సీఎం జగన్ వారు దేనికి సిద్ధం అయ్యేరో చూడాలన్నారు. తక్షణమే శ్రీకాంత్‌రెడ్డిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచాలని డిమాండ్ చేశారు. వైసీపీకి వ్యతిరేకంగా చిన్న బ్యానర్ కడితేనే అరెస్టు చేసే పోలీసులు వలంటీరు కారణంగా బాలిక ఆత్మహత్యకు యత్నించినా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ, షేక్ అబ్దుల్ రవూఫ్, అడేపల్లి ఆనంద్, మిరియాల వెంకటసుబ్బమ్మ, గుప్త శ్రీకాంత్, జనసేన పట్టణ అధ్యక్షుడు జీవీఎస్ ప్రసాదు, తదితరులు ఉన్నారు.

వలంటీరుపై కేసును నీరుగార్చే యత్నం

బాలికను తీవ్రంగా వేధించటమే కాక, ఆ బాలిక ఆత్మహత్యాయత్నానికి కారణమైన వలంటీర్ పిట్టు శ్రీకాంత్‌రెడ్డిని పోలీసులు కాపాడే యత్నం చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు గురువారం మండిపడ్డారు. పోలీసులు కేసును నీరుగారుస్తున్నారని విమర్శించారు. ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయక పోవటం అమానుషమన్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఒత్తిడితోనే కేవలం ఏడేళ్ల శిక్ష పడే నామమాత్రపు సెక్షన్లు (506, 509, 354 ఏ, డీ - ఐపీసీ) కింద పోలీసులు కేసు నమోదు చేయడం సిగ్గుచేటన్నారు. నిందితుడికి అనుకూలంగా వ్యవహరించడం పోలీసుల దిగజారుడు తనానికి పరాకాష్ట అన్నారు. నిందితుడిపై పోక్సో చట్టం పెట్టేవరకు టీడీపీ పోరాడుతుందన్నారు. అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని చెప్పారు.

సంక్షేమ పథకాలను వేగవంతం చేయాలి

- టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ శివశంకర్ ఆదేశాలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

నరసరావుపేట రూరల్, ఫిబ్రవరి 22: ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వేగవంతం చేయాలని కలెక్టర్ శివశంకర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయం నుంచి అభివృద్ధి సంక్షేమ పథాకాలపై ఆయన టెలీకాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ కార్డులు, భూ రీ సర్వే తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లాలో పేదలందరికీ ఇళ్ల కార్యక్రమంలో 87169 ఇళ్ల లక్ష్యం కాగా ఇప్పటి వరకు 65,014 ఇళ్ల రిజిస్ట్రేషన్ పూర్తి చేశామన్నారు. 74.6% రిజిస్ట్రేషన్ పూర్తి చేశామని మిగిలిన వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ ఈకేవైసీలో 9,90,997 లక్ష్యం కాగా ఇప్పటి వరకు 6,69,210 జరిగిందన్నారు. మిగిలిన వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూముల రీసర్వే లక్ష్యాన్ని కూడా పూర్తి చేయాలన్నారు.

పది నెలలుగా జీతాల్లేవు

- జీవనం కనాకష్టంగా ఉందని కార్మికుల నిరసన



ఈపూరు ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న పారిశుధ్య కార్మికులు

ఈపూరు, ఫిబ్రవరి 22: పది నెలలుగా జీతాలు లేవు.. జీవనం కనాకష్టంగా ఉంది. కుటుంబాలు గడవక అవస్థలు పడుతున్నాం.. అంటూ పారిశుధ్య కార్మికులు గురువారం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఉద్యోగంలోకి తీసుకునేటప్పుడు నెలకు రూ10 వేలు ఇస్తామని చెప్పి రూ.6 వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు. అవికూడా సక్రమంగా ఇవ్వడంలేదన్నారు. జీతం గురించి అడిగితే ఉంటే ఉండండి లేకపోతే మానేసి వెళ్లండి అంటున్నారని వాపోయారు. ఏడాదికాలం గడిచినా జీతాలు రాకపోవడంతో పాటు సమయపాలన అసలు లేదన్నారు. ఉదయం 5 గంటలకు పనిలోకి వస్తే సాయంత్రం 7 గంటలకు ఇంటికి వెళ్తున్నామన్నారు. నిరసన అనంతరం జీతాలు ఇప్పించి, సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయ పరిపాలనాధికారి రవికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండలంలోని పారిశుధ్య కార్మికులు, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

పనులు పూర్తికాకున్నా.. ప్రారంభోత్సవం

- అసంపూర్తి భవనానికి 26న రిబ్బన్‌కటింగ్
- ఏడాదిగా నిలిచిన పనులు.. ఇప్పుడు హడావుడి
- అప్పు చేసి పనులు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారుల యత్నం
- రూ.8 కోట్లు అప్పుకావాలని ఓ బ్యాంకులో మున్సిపల్ ఆస్తి తాకట్టు?

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 22: పిడుగురాళ్ల మున్సిపల్ భవనం పనులు ఏడాదిగా నిలిచిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులు అయిపోయాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో రూపాయి విడుదల కాలేదు. ఈ పరిస్థితుల్లో ఆస్తి తాకట్టు పెట్టి బ్యాంకు నుంచి రుణం తీసుకుని పనులు పూర్తిచేయాలన్న అధికారుల ప్రయత్నాలు ఫలించలేదు. ఇక పనులు ఇంతే అనుకుంటున్న తరుణంలో ఇప్పుడు అసంపూర్తి భవనానికి హడావుడిగా రంగులు వేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నారు. శ్లాబు వేసి పార్టీషన్ పనులతో సరిపెట్టారు. ఇక కిటికీలు, తలుపులు, అద్దాలు, కరెంటు పనులు ఏడాదిగా నిలిచిపోయాయి. రికార్డు రూము కూడా ఇంకా సిద్ధం కాలేదు. అయినా రంగులు వేసి ప్రారంభోత్సవం చేసేందుకు అధికారులు హడావుడిగా సిద్ధమవుతున్నారు. మరికొద్ది రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తున్న నేపథ్యంలో పనులు జరిగినా.. జరగకపోయినా ప్రారంభోత్సవం చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ నెల 26న నరసరావుపేట వైసీపీ లోక్‌సభ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డితో మున్సిపల్ నూతన భవనాన్ని ప్రారంభించేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు. అయితే అసంపూర్తి భవనానికి ఎలా ప్రారంభోత్సవం చేస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. పనులు పూర్తి చేయకుండా ప్రారంభోత్సవానికి సిద్ధమవడంపై విమర్శలు వస్తున్నాయి.

బ్యాంకు రుణం ఏమైందో..?

పిడుగురాళ్లలో అభివృద్ధి కార్యక్రమాలకు, అసంపూర్తిగా మిగిలిపోయిన మున్సిపల్ భవన నిర్మాణ పనులు పూర్తిచేసేందుకు ఆస్తులను తాకట్టుపెట్టి రుణం పొందేందుకు మంత్రి మండలి నవంబరు 3న ఆమోదం తెలిపింది. బ్యాంక్ రుణం పొందేందుకు కావాల్సిన ప్రతిపాదనలు నరసరావుపేటలోని ఓ జాతీయ బ్యాంక్‌కు నాలుగు నెలల క్రితమే ఇక్కడి అధికారులు పంపారు. అయితే రూ.8 కోట్ల రుణం ఇచ్చేందుకు బ్యాంక్ అంగీకరించిందా? లేదా? అన్నది అధికారులు గుట్టుగానే ఉంచారు. అయితే ఆస్తులు తాకట్టు పెట్టినా రుణం వచ్చిందా.. లేదా.. అనేదానిపై ప్రజల్లో చర్చ కొనసాగుతుంది. సగం పనులతో ఇబ్బందులు పడుతున్నా నేతలకు, అధికారులకు ఏమాత్రం పట్టడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



చెన్నైలో ఉండి బతికిపోయాడు

సంగీత దర్శకుడిపై డైరెక్టర్ ఫైర్



'సిద్ధార్థ్‌రాయ్' చిత్రం షూటింగ్ నిర్ణీత సమయంలోనే పూర్తి చేశాం. కానీ సంగీత దర్శకుడు రధన్ వల్ల పోస్ట్ ప్రొడక్షన్ ఆలస్యమైంది. అవుట్‌పుట్ విషయంలో నన్ను బాగా విసిగించాడు. తనతో చాలా విషయాల్లో వాగ్వివాదం జరిగింది. తను మంచి టెక్నీషియనే కానీ నన్ను మానసికంగా చిత్రవధ చేశాడు. చెన్నైలో ఉండి బతికిపోయాడు. లేకుంటే పెద్ద గొడవే జరిగేది. ఇలాంటి సంగీత దర్శకులకు దూరంగా ఉండాలి' అని దర్శకుడు వీ యశస్వి చిత్ర పరిశ్రమకు విజ్ఞప్తి చేశారు. ఆయన దర్శకత్వంలో దీపక్ సరోజ్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'సిద్ధార్థ్ రాయ్'. జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మించారు. నేడు ఈ చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా గురువారం చిత్రబృందం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా యశస్వి మాట్లాడుతూ 'సుకుమార్‌గారికి ఈ సినిమా బాగా నచ్చి, 'నీ తర్వాత సినిమా నా బేనర్‌లోనే చేస్తున్నాం' అని ప్రకటించారు. నేను ఊహించినదానికన్నా దీపక్ అద్భుతంగా నటించాడు. సిద్ధార్థ్‌రాయ్ ఒక డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. ఇలాంటి కథ, పాత్ర ఇప్పటివరకూ రాలేదు' అని అన్నారు. దీపక్ సరోజ్ మాట్లాడుతూ 'సిద్ధార్థ్‌రాయ్' కథ విన్నాక ఆనంద భాష్పాలు వచ్చాయి. నటుడిగా నన్ను నిరూపించుకోవచ్చని ఈ సినిమా చేశాను. ఈ సినిమా కోసం యశస్వి చాలా కష్టపడ్డారు. నా పాత్ర ప్రేక్షకులకు గుర్తుండిపోతుందని నమ్ముతున్నాను' అని అన్నారు. ఇందులో తన పాత్ర చాలా ప్రత్యేకంగా ఉండబోతోందని కథనాయిక తన్వీ చెప్పారు.

నో లాజిక్ ఓన్లీ మ్యాజిక్

శ్రీవిష్ణు, రాహుల్ రామకృష్ణ, ప్రియదర్శి కలయికలో వచ్చిన 'బ్రోచేవారెవరురా' చిత్రం ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తింది. ఇప్పుడు మరోసారి ఈ కాంబినేషన్ సెట్టయింది. ఈ చిత్రానికి 'ఓం భీమ్ బుష్' అనే ఆసక్తికర టైటిల్‌ను ఖరారు చేశారు. 'నో లాజిక్ ఓన్లీ మ్యాజిక్' అనేది ఉపశీర్షిక. 'హుషారు' ఫేమ్ శ్రీహర్ష కొనుగంటి దర్శకత్వంలో వీ సెల్యూలాయిడ్‌తో కలసి సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. యూవీ క్రియేషన్స్



సమర్పిస్తోంది. గురువారం మేకర్స్ ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసి, మార్చి 22న సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రీతీ ముకుందన్, అయేషాఖాన్ కథానాయికలు. ఈ చిత్రానికి సంగీతం: సన్నీ ఎంఆర్. సినిమాటోగ్రఫీ: రాజ్ తోట















ఎమ్మెల్యే అనగాని సమక్షంలో టీడీపీ పార్టీలో చేరుతున్న వైసీపీ శ్రేణులు

టీడీపీలోకి చేరిన వైసీపీ వర్గీయులు

చెరుకుపల్లి, ఫిబ్రవరి 2: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ కృషి చేస్తున్నారని అందుకే ఆకర్షితులమై వైసీపీ నుంచి టీడీపీ పార్టీలోకి చేరామని గ్రామస్తులు తెలిపారు. ఆరుంబాక, తుమ్మలపాలెం, పంచాయతీలలోని పులిగడ్డవారిపాలెం గ్రామాలకు చెందిన 20 కుటుంబాల వారు గురువారం టీడీపీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి టీడీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి, దాసరి సురేష్, కోటయ్య, సత్యనారాయణ, పులిగడ్డ నారాయణ, పలు కుటుంబాల సభ్యులు ఉన్నారు. రేపల్లె నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మత్తి భాస్కరరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలతో కోట్లు దోచేశారు

● మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్

అచ్చంపేట, ఫిబ్రవరి 22: రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలతో వైసీపీ ప్రభుత్వం కోట్ల రూపాయలు దోచుకుంటుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. గురువారం అచ్చంపేటలో షెడ్డు వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా 24 గంటలు తవ్వకాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కో రీచ్‌లో రోజుకు రెండు వేల టన్నులు అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. పర్యావరణ మంత్రిత్వ శాఖ ప్రభుత్వానికి నివేదికలు అందించిందని, శాటిలైట్ చిత్రాల ద్వారా తవ్వకాలు, ఆధారాలు సేకరించారని నివేదికలో తెలిపారు. ఇసుకాసురుడు అరాచకాలు చేస్తున్నా ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం దారుణమని, ప్రభుత్వ అధికారులు అక్రమ దారులకు అడ్డగోలుగా అండదండలు అందిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, క్లస్టర్ ఇన్‌చార్జ్ బత్తుల శ్రీనివాసరావు, ఎస్‌కే కాసుల, పొన్నెకంటి రవి, నల్లమోతు హరిబాబు, సందెపోగు సామ్యేలు, రేపూడి తోమాస్, ఏనుపోగు నాగయ్య, నల్లపాటి చందు, మేకల వెంకటరావు, ఎనుముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతుల త్యాగానికి దృశ్య రూపం 'రాజధాని ఫైల్స్'

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, ఫిబ్రవరి 22: రాష్ట్ర భవిష్యత్తు కోసం అమరావతి రైతులు చేసిన త్యాగానికి, స్వార్థ రాజకీయం, దోపిడీ కోసం సీఎం జగన్‌రెడ్డి చేసిన మోసానికి దృశ్య రూపమే 'రాజధాని ఫైల్స్' చిత్రమని అని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం రైతులు, పార్టీ నాయకులతో కలసి ప్రత్తిపాటి చిలకలూరిపేటలో రాజధానిఫైల్స్ చిత్రాన్ని వీక్షించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేవలం అహంతో, రాజకీయ కక్షతో ప్రపంచ స్థాయి నగర నిర్మాణ స్వప్నాలను ఛిదిమేసిన సీఎం జగన్ తప్పకుండా చూడాల్సిన చిత్రమిదని అన్నారు. చట్టసభలో అమరావతిని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని చెప్పి అంతలోనే నాలుక మడతవేసి అమరావతి రైతులను రోడ్డున పడవేసిన పాపాన్ని జగన్ జన్మజన్మలకు కడుక్కోలేరన్నారు. మరో రెండునెలల్లో రాష్ట్రానికి జగన్ గ్రహణం తొలగిపోయి మంచిరోజులొస్తాయని, తరతరాలకు చరిత్రలో నిలిచిపోయే రాజధాని నిర్మాణం పూర్తిచేసే బాధ్యత టీడీపీ జనసేన ఉమ్మడి ప్రభుత్వం తీసుకుంటాయన్నారు. ఇందుకుగాను ఉమ్మడి జిల్లా పరిధిలో మొత్తం వైసీపీకి అడ్రస్ లేకుండా చేసి టీడీపీ, జనసేన కూటమికి క్లీన్ స్వీప్ విజయాన్ని అందించాల్సిన బాధ్యత జిల్లా వాసులపై ఉందన్నారు.

మిర్చి.. పోటెత్తింది..

● యార్డుకు 2.50 లక్షల టిక్కీల రాక.. కిక్కిరిసిపోయిన ప్రాంగణం

● నేడు సరుకు తీసుకురావొద్దని రైతులకు మార్కెట్ కమిటీ విజ్ఞప్తి

● అలానే ప్రతీ బుధవారం కొత్తవి అనుమతించరాదని నిర్ణయం

గుంటూరు, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మిర్చి ధరలు పతనం కావడంతో అక్కడి రైతులంతా గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ(మిర్చియార్డు) వైపు దృష్టి సారించారు. నిత్యం వందల సంఖ్యలో లారీలు, ట్రాక్టర్లు, ట్రక్కు ఆటోల్లో లక్షల టిక్కీలను విక్రయానికి తీసుకొస్తున్నారు. గుంటూరు, పల్నాడు, కర్నూలు, ప్రకాశం జిల్లాల నుంచి కూడా రైతులు మిర్చి విక్రయానికి తీసుకొస్తుండటంతో యార్డుప్రాంగణమంతా కిక్కిరిసిపోతుంది. బుధవారం సాయంత్రం మొదలుకొని గురువారం ఉదయం వరకు దాదాపుగా 2.50 లక్షల కొత్త మిర్చి టిక్కీలు యార్డుకు రైతులు తీసుకొచ్చారు. అంతకు ముందు రోజు విక్రయం జరగగా లక్ష టిక్కీల వరకు యార్డులో నిల్వ ఉండటం, కొత్తగా వచ్చిన వాటితో యార్డులో ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్తంభించిపోయింది.

తేజ, బ్యాడిగి వంటి రకాలు నాణ్యత బావుంటేనే యార్డులో క్వింటాల్‌కు రూ.20 వేల ధర లభిస్తున్నది. క్వాలిటీ తగ్గితే మాత్రం క్వింటాల్‌కు రూ.13వేల ధర మాత్రమే ఎగుమతిదారులు చెల్లిస్తున్నారు. చాలాప్రాంతాల్లోని మొదటి కాపుని ఇప్పటికే రైతులు అమ్మేశారు. దీంతో ఆయా రైతులు రెండో కాపు కాయలను తీసుకొస్తున్నారు. సహజంగానే రెండో కాపు కాయలు కొంచెం పొట్టిగా ఉంటాయి. దీంతో వ్యాపారులు ధర తగ్గించేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, ఖమ్మం మార్కెట్లలో ధర మరింత తక్కువగా ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. కర్ణాటకలోనూ ఇదే పరిస్థితి. ఇది కూడా ఇక్కడికి ఎరైవల్స్ పెరగడానికి ఒక కారణంగా మారింది.



మిర్చియార్డులో ఎరైవల్స్‌ని పరిశీలిస్తున్న మార్కెటింగ్ జేడీ శ్రీనివాసరావు

రోజురోజుకు టిక్కీల రాక పెరుగుతూ యార్డులో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం అవుతుండటంతో గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, మార్కెటింగ్‌జేడీ కాకుమాను శ్రీనివాసరావు యార్డులో పర్యటించారు. దిగుమతి, ఎగుమతి వ్యాపార సంఘాల నాయకులు లేళ్ల అప్పిరెడ్డి, కుర్రి సాంబిరెడ్డి, జుగిరాజ్ భండారి, పొత్తూరి నరేంద్ర, తోట రామకృష్ణ, రమేష్, గ్రేడ్-2 సెక్రెటరీ ఆంజనేయసింగ్, ఇన్‌ఛార్జ్ పి.శ్రీకాంత్‌తో సమావేశమై చర్చించారు. గురువారం సరుకు ఎక్కువగా రావడంతో శుక్రవారం విక్రయానికి తీసుకొద్దామని ప్లాన్ చేసుకొన్న రైతులు రావొద్దని విజ్ఞప్తి చేశారు. తద్వారా శుక్రవారం యార్డులో నిల్వవున్న టిక్కీల ట్రేడింగ్ జరుగుతుందని, ఆ టిక్కీలన్ని శని, ఆదివారాల్లో బయటకు వెళ్లిపోతాయని చెప్పారు. కాగా పీక్‌సీజన్ కావడంతో ఇక నుంచి ప్రతీ మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం సాయంత్రం వరకు కొత్త ఎరైవల్స్‌ని అనుమతించరాదని నిర్ణయించారు. ఈవిషయాన్ని రైతులు గమనించి కమిటీకి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

వైసీపీ నేతల కనుసన్నల్లో అక్రమ ఇసుక రీచ్‌లు

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు



నరరావుపేట టౌన్, ఫిబ్రవరి 22: వైసీపీ కనుసన్నల్లో 500 అక్రమ ఇసుక రీచ్‌లు ఉన్నాయని, ఇసుక అక్రమ తవ్వకాలు నిజమేనని హైకోర్టుకు ఎంఓఈఎఫ్ సమర్పించిన నివేదికకు సీఎం సమాధానం చెప్పాలని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా పెట్రేగిపోతున్న జిల్లా కలెక్టర్లకు కనిపించకపోవడం దురదృష్టకరమన్నారు. అధికార వైసీపీ ఇసుక మాఫియా అక్రమంగా సీసీ కెమెరాలు, కంప్యూటర్ బిల్లులు లేకుండా రీచ్‌లో తవ్వకాలు జరుపుతూ రోజుకు రెండు వేల టన్నుల ఇసుకను తవ్వి విక్రయిస్తూ దోచుకుంటున్నారని అన్నారు. డిసెంబర్ నుంచి కృష్ణా, గుంటూరు జిల్లాలో జీసీకేసీ ప్రాజెక్టు సంస్థ భారీ యంత్రాలతో అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు చేస్తుందని, దీని వెనుక వైసీపీ నేతల హస్తం ఉందన్నారు. మంత్రి పెదిరెడ్డి రామచంద్రారెడ్డి సొంతజిల్లా చిత్తూరులో అక్రమ ఇసుక రవాణాపై రూ.18 కోట్లు జరిమానా విధించడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఇసుకలో దోచుకున్న డబ్బుతో ఎన్నికలలో గెలవాలని జగన్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని, టీడీపీ అధికారంలోకి రాగానే వైసీపీ నేతలు బొక్కిన ఇసుక కుంభకోణాన్ని కక్కిస్తామన్నారు.

కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పదవికి

లేళ్ల వెంకటరావు రాజీనామా

క్రోసూరు, ఫిబ్రవరి 22: రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి క్రోసూరు మండలానికి చెందిన లేళ్ల వెంకటరావు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ అధ్యక్షునికి రాజీనామా లేఖను పంపుతున్నట్టు తెలిపారు. అచ్చంపేట, క్రోసూరు మండలాలకు చెందిన కాపు నేతల ఆత్మీయ సమావేశాన్ని గురువారం మండలంలోని ఉయ్యందనలో ఏర్పాటు చేశారు. 700 మంది అనుచరవర్గమూ వైసీపీకి రాజీనామా చేస్తున్నట్టు వెల్లడించారు. సంవత్సరకాలంగా స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తమ కులంపై కక్ష పెంచుకొని వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇటీవల తమకులానికి చెందిన ఓట్లను తొలగించారని, కాపు కులాన్ని నియోజక వర్గంలో అణగ దొక్కాలని చూస్తున్నారని, దీనికి సంబందించిన వీడియోలు, సాక్షాధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. కొత్తపల్లికి చెందిన రంగిశెట్టి నరసింహారావు అనే వ్యక్తిపై అక్రమంగా 307సెక్షన్ కింద కేసు నమోదు చేశారన్నారు. మిట్టపాలెం గ్రామానికి చెందిన చిరు వ్యాపారస్తుడు నెల్లూరి శ్రీనివాసరావుపై విజిలెన్స్‌దాడులు చేయించారన్నారు. క్రోసూరులో కంభంపాటి రాము ఇంటర్నెట్ షాపుపై ఎమ్మెల్యే కుమారుడు, ఆయన అనుచరులు దాడులు నిర్వహించి షాపు ధ్వంసం చేశార న్నారు. తనతో పాటు 15 మంది కాపుకార్పొరేషన్ డైరెక్టర్లు అసంతృప్తిగానే ఉన్నారన్నారు. టీడీపీ ప్రభుత్వంలోనే కాపులకు న్యాయం జరిగిందని, ఉయ్యందన గ్రామంలో కాపు కార్పొరేషన్‌ద్వారా 70 మందికి రుణాలు, అనేక మందికి రూ.10లక్షల చొప్పున విదేశీవిద్య రుణాలు అందాయన్నారు. నియోజక వర్గంలోని కాపు పెద్దలతో చర్చించి తమ భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించుకుంటామని ఆయన వెల్లడించారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న లేళ్ల వెంకటరావు



మందడం రైతు ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న రైతులు

మూడు ముక్కలాటలు ఎంతోకాలం సాగవు

● దమ్ముంటే మాస్టర్‌ప్లాన్ ప్రకారం రాజధానిని అభివృద్ధి చేయాలి

● 1528వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు

తుళ్లూరు, ఫిబ్రవరి 23: పచ్చి అబద్ధాలతో సీఎం జగన్‌రెడ్డి కాలం వెల్లబుచ్చుతున్నారని రాజధానికి 33వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు గురువారం నాటికి 1528వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి వారు మాట్లాడుతూ, రాష్ట్రాన్ని నాశనం చేయటానికి పెట్టిన మూడు ముక్కల ఆటలు ఎంతకాలం సాగవన్నారు. ప్రత్యేక హోదా తెస్తానని చెప్పి ఆ ఊసే లేకుండా వైసీపీ ప్రభుత్వం మిన్నకుండి పోయిందన్నారు. హోదా గురించి అడుగుతారని మూడు రాజధానులను అంశం తీసుకొచ్చి ప్రజలను పక్కదారి పట్టించారన్నారు. ఇప్పటికైనా సీఎం జగన్‌రెడ్డి మూడు ముక్కలాటకు స్వస్తి పలకాలన్నారు. దమ్ము ధైర్యం ఉంటే రాజధాని అమరావతిని మాస్టర్‌ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేయాలన్నారు. అప్పుడే రాష్ట్రం ప్రగతి బాటలో పయనిస్తుందన్నారు. అమరావతిని నాశనం చేయాలనుకుంటే మట్టి కొట్టుకు పోవటం ఖాయమన్నారు. జై ఆంధ్రప్రదేశ్ అంటూ దీపాలు వెలిగించి అమరావతి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. రాజధాని 29 గ్రామాల్లో ఆందోళనలు కొనసాగాయి. తుళ్లూరు, మందడం, వెలగపూడి, అనంతవరం, నెక్కల్లు, వెంకటపాలెం తదితర రాజధాని గ్రామాల్లో ఆందోళనలు కొనసాగాయి.



సీజీజీబీ ఆర్‌ఎంకు వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘాల, ప్రజా సంఘాల నేతలు

బాధిత రైతులకు నష్ట పరిహారం

● బ్యాంక్ రీజనల్ మేనేజర్ శ్రీనివాసరావు వెల్లడి

క్రోసూరు, ఫిబ్రవరి 22: దొడ్లేరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో గోల్డ్ అప్రైజర్ నాగార్జున నిర్వాకం వల్ల బంగారం మాయం కాగా.. బాధిత రైతులకు త్వరలో నష్ట పరిహారం చెల్లిస్తామని బ్యాంక్ రీజనల్ మేనేజర్ సీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం దొడ్లేరు సీజీజీబీలో ఆయన బాధితులతో మాట్లాడారు. గ్రాము బంగారానికి రూ.6,655 చొప్పున పరిహారం చెల్లించనున్నట్టు ఆయన తెలిపారు. తమ బంగారం కనపడ కుండా పోయిందని, 498 మంది అర్జీలు ఇచ్చారని, వారిలో 321 మందికి పరిహారం చెల్లించనున్నట్టు చెప్పారు. ఇంకా 98 మంది రైతులకు సంబంధించిన బంగారం మాయమైనట్టు ఎటువంటి ఆధారాలు లభించలేదని, నిశితంగా పరిశీలించి ఆధారాలు లభిస్తే వారికి కూడా పరిహారం చెల్లిస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న ధరలో తరుగు తీసివేసి చెల్లిస్తామనటం భావ్యం కాదని, లబ్ధిదారుల తరఫున ప్రజా సంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు, రీజనల్ మేనేజర్‌కు చెప్పారు. రీజనల్ మేనేజర్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి తిమ్మిశెట్టి హనుమంతరావు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గంజిమాల రవిబాబు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆవుల ఆంజనేయులు, కేవీపీఎస్ కార్యదర్శి ముత్యాల పౌలు, భవన నిర్మాణ సంఘం నాయకులు గారపాటి సుభానీ, నటరాజు, కోటి, నాగుల్ షరీఫ్, ఘన్ సైదా, ఆంజనేయులు నాయక్ తదితరులు ఉన్నారు.

రైల్వే అధికారుల

అలసత్వం

● భారీగా నిలిచిన ట్రాఫిక్



వేమూరులో రైల్వే ట్రాక్‌పై నిలిచిన ట్రాఫిక్

వేమూరు, ఫిబ్రవరి 22: వేమూరు రైల్వే గేటు వద్ద రోడ్డు మరమ్మత్తులు నిర్వహించే విషయంలో ఆ శాఖ అధికారులు అలసత్వం చూపారు. దీంతో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. రైల్వే గేటు సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా దెబ్బతింది. మరమ్మత్తులు చేసేందుకు పనులు ప్రారంభించారు. ముందుగా సమాచారాన్ని ప్రజలకు తెలియజేయలేదు. రెవెన్యూశాఖకు పంపిన లేఖను సంబంధిత అధికారులు ప్రకటించలేదు. దీంతో తెనాలి, కొల్లూరు ప్రధాన రహదారిపై ఉన్న ట్రాక్ దాటేందుకు ఆటంకం ఏర్పడింది. దాదాపుగా 9గంటల పాటు అంతరాయం ఏర్పడటంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొన్నారు. ఈ సందర్భంలో రైల్వే శాఖ సిబ్బందికి ప్రయాణికుల మధ్య వాగ్వాదం కూడా చోటు చేసుకుంది. ఎటువంటి సమాచారం లేనందున సమస్య ఏర్పడింది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.15 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	155, 164,175
చికెన్ విత్ స్కిన్	300.00
చికెన్ స్కిన్ లెస్	310.00

1,23,214 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 1,28,837 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 1,23,214 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 1,15,034 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	9000	20500
నెంబరు. 5	13500	20000
273	12500	16800
341	10200	20500
4884	13500	19500
సూపర్ 10	15000	16500
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8500	21000
బ్యాడిగి	9000	20500
దేవనూరు డీలక్స్	11500	20500
తెల్లకాయలు	5000	13000

బాలికతో వివాహేతర సంబంధం

● అధికార పార్టీ నేత కుమారుడిపై ఫోక్సో కేసు

పెదకాకాని, ఫిబ్రవరి 22: గుంటూరు జిల్లా పెదకాకాని మండలం అగతవరపాడు గ్రామానికి చెందిన అధికారపార్టీ ఎంపీటీసీ కుంచాల కోటిరెడ్డి కుమారుడైన 17 ఏళ్ల బాలుడిపై ఫోక్సో కేసు నమోదైంది. ఇతడు గ్రామానికి చెందిన 14ఏళ్ల బాలికతో మూడు నెలలుగా వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నాడు. తొలుత ప్రేమిస్తున్నానంటూ నమ్మించి కొన్నినెలలుగా బాలికను వశపరచుకున్నాడు. అయితే రెండు రోజుల క్రితం పెళ్లి చేసుకోవాలని ఆ బాలిక నిలదీయడంతో అతడు అంగీకరించలేదు. పైగా సంబంధం గురించి ఎక్కడైనా చెప్తే చంపేస్తానని బెదిరించాడు. దీంతో భయాందోళనకు గురైన బాలిక తల్లిదండ్రుల ద్వారా పోలీసులకు ఫిర్యాదుచేసింది. ఈమేరకు అతడిపై పెదకాకాని పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

చావలిలో కౌలు రైతు ఆత్మహత్య



శివ దుర్గాప్రసాద్ (ఫైల్)

వేమూరు, ఫిబ్రవరి 22: బాపట్ల జిల్లా వేమూరు మండలం చావలి గ్రామానికి చెందిన కౌలురైతు గోపాలం శివదుర్గాప్రసాద్(37) అప్పుల బాధతో బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయనకు భార్య కుమార్తె ఉన్నారు. పదేళ్లుగా దుర్గాప్రసాద్ నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. కౌలుతో పాటుసాగు నిమిత్తంగా పెట్టుబడి కోసం అప్పులు చేశాడు. సాగు కలసి రాక అప్పులు తీర్చలేకపోయాడు. దాదాపుగా నాలుగు లక్షల రూపాయలు అప్పులు కావడం, వాటిని తీర్చే దారి పరిస్థితి లేక దిక్కుతోచని పరిస్థితుల్లో బుధవారం రాత్రి ఇంటిలో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నారు. కుటుంబసభ్యులు గమనించే సరికి అతడు మృతి చెందాడు. ఈ మేరకు కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు వేమూరు పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి



షేక్ జానీబాష (ఫైల్)

మాచవరం, ఫిబ్రవరి 22: విద్యుదాఘాతానికి గురై రైతు మృతి చెందిన ఘటన మండలంలోని పిన్నెల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి హెడ్‌కానిస్టేబుల్ అశోక్ తెలిపిన వివరాలిలా వున్నాయి. గ్రామానికి చెందిన షేక్ జానీబాష(37) పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లాడు. ట్రాన్స్ ఫార్మర్ పనిచేయకపోవడంతో ఫ్యూజు వేసేందుకు ప్రయత్నించాడు. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య ఆషాబి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అశోక్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. జానీబాషకు ఇద్దరు పిల్లలు వున్నారు.

పల్నాడు వార్తలు



కన్నెగంటి హనుమంతు సమాధి వద్ద నివాళులర్పిస్తున్న బ్రహ్మారెడ్డి తదితరులు

బ్రిటీష్ ఆధిపత్యంపై కత్తి దూసిన వీరుడు కన్నెగంటి

● టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి

దుర్గి, ఫిబ్రవరి 22: బ్రిటీష్ ఆధిపత్యంపై కత్తి దూసిన పల్నాటి పౌరుషం, తెల్ల వాడి తూటలకు గుండె చూపిన పోరాట వీరుడు కన్నెగంటి హనుమంతు అని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం హనుమంతు వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని కోలగుట్ల వద్ద గల హనుమంతు విగ్రహం వద్ద నివాళులర్పించారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఆనాడు బ్రిటీష్ వారు పేదవాడి నడ్డి విరిచి అడ్డగోలుగా పన్నులు విధించిన సమయంలో పల్నాటి ముద్దు బిడ్డ కన్నెగంటి హనుమంతు వారికి ఎదురు నిలిచి పుల్లరి ఉద్యమంలో బ్రిటీష్ తూటాలకు అమరులయ్యారన్నారు. ప్రస్తుతం వైసీపీ పాలన కూడా బ్రిటీష్ వారిని మించిపోయిందని, ప్రతి ఒక్కరూ కన్నెగంటి హనుమంతు వలే ఎదురునిలిచి వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు నడుం బిగించాలన్నారు. అనంతరం దుర్గిలోని కన్నెగంటి హనుమంతు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దుర్గెంపూడి జానకి రామయ్య, జనసేన నేత పులి హరి, తోటకూర శ్రీనివాసరావు, పసుపులేటి బ్రహ్మం, సింగు నాగేశ్వరరావు, పగడాల చెన్న, వంకమళ్ల కోటేశ్వరరావు, నూరె వెంకటేశ్వర్లు, ఆకుల చిన చెన్నయ్య, నూరె బాలసుబ్బారావు, రుద్రాల రవి తదితరులు పాల్గొన్నారు.

● రెంటచింతల, ఫిబ్రవరి 22 : బ్రిటీషు వారి తూటాలకు ఎదురొడ్డి పోరాడిన ధీశాలి కన్నెగంటి హనుమంతు అని సంక్షేమ గురుకులం ప్రిన్సిపాల్ ఎస్.మోహన్ అన్నారు. కన్నెగంటి హనుమంతు వర్ధంతిని పురస్కరించుకుని ఆయన గొప్పతనాన్ని కీర్తిస్తూ పాటల రూపంలో బ్యాండ్‌మేళాలతో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ చైర్మన్ ఎన్.శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పూజల పుష్పవతి రామయ్య, ఏచూరి వెంకట సైదయ్య, లూర్దు మర్రెడ్డి, నాళం సోదరులు, నరసింహారావు, కోటయ్య, పుల్లారెడ్డి, సుధాకర్‌నాయుడు, పూజల శ్రీను, గిరిజన సంక్షేమ పాఠశాల టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

● మాచర్ల, ఫిబ్రవరి 22: పట్టణంలో గురువారం స్వాతంత్ర్య సమరయోధుడు కన్నెగంటి హనుమంతు వర్ధంతిని వైసీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. హనుమంతు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో హనుమంతు చేసిన త్యాగాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మాచర్ల చిన ఏసోబు, శ్రీనివాసశర్మ, మార్కెట్ యార్డు ఛైర్మన్ తాడి వెంకటేశ్వర్లు, యరబోతుల శ్రీనివాసరావు, బత్తుల ఏడుకొండలు, కౌన్సిలర్లు పోలా శ్రీనివాసరావు, దస్తగిరి, రాధా, సంతోష్, కిషోర్, వెంకటేశ్వర్లు, సాగి శ్రీనివాసరావు, ఆకుల శ్రీనివాసరావు, రమేష్, మంగిరెడ్డి పాల్గొన్నారు.

దళిత కుటుంబానికి యరపతినేని సాయం



దళిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న యరపతినేని

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 22 : బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దళిత మహిళ బీసిపోగు ఏసమ్మకు కొన్నేళ్ల క్రితం భర్త మృతి చెందగా నలుగురు ఆడపిల్లలతో కనీసం వుండేందుకు వసతులు లేని విధంగా ఉన్న గృహాన్ని చూసి మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చలించిపోయారు. బుధవారం రాత్రి బ్రాహ్మణపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా దళిత కాలనీలో అర్ధరాత్రి వరకు మహిళలు, పార్టీ శ్రేణులు ప్రచారాన్ని కొనసాగించారు. ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారంటీ కార్డులను అందిస్తున్న తరుణంలో ఏసమ్మ పరిస్థితిని గమనించిన యరపతినేని ఆమె దీనస్థితికి చలించి అప్పటికప్పుడు రూ.20 వేలు అందించడమే కాకుండా రేపటి ఎన్నికలలో ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. వచ్చాక నూతన గృహాన్ని తానే నిర్మించి ఇవ్వడమే కాకుండా కుమార్తె పెళ్లికి కూడా తనవంతు సాయమందించి ఆదుకుంటానని యరపతినేని భరోసా ఇచ్చారు. ధైర్యంగా వుండి కుటుంబాన్ని నెట్టుకురావాలని, ఏ అవసరం వచ్చినా తానుంటానన్న విషయాన్ని యరపతినేని చెప్పడంతో ఏసమ్మతో పాటు దళిత కాలనీ అంతా యరపతినేని నిండు మనసును ఆశీర్వదించారు.

అందుబాటులో కందుల కొనుగోలు కేంద్రాలు : డీఏవో

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 22 : కంది సాగు చేసిన రైతులకు కందుల కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీ తెలిపారు. జూలకల్లు, పందిటివారిపాలెం గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలను గురువారం డీఏవో మురళీ సందర్శించారు. కందుల నాణ్యత, కొనుగోలు వివరాలు తెలుసుకోవడంతో పాటు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. క్వింటాకు మద్దతు ధర రూ.9755 కల్పిస్తున్నట్లు మురళీ తెలిపారు. కొనుగోలుకు సంబంధించి రైతులకు మూడు, నాలుగు రోజుల్లో నగదు బ్యాంక్‌ల్లో జమచేయడం జరుగుతుందని ఏడీఈ కృష్ణదేవరాయలు, ఏవో శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ, ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

చెట్టినాడ్ సిమెంట్ ఫ్యాక్టరీలో రక్తదాన శిబిరం

దాచేపల్లి, ఫిబ్రవరి 22 : దాచేపల్లి మండలం పెదగార్లపాడు గ్రామ సమీపంలోని చెట్టినాడ్ సిమెంట్ ఫ్యాక్టరీలో గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. చెట్టినాడ్ సిమెంట్ ఆధ్వర్యంలో నరసరావుపేటకు చెందిన విజయ బ్లడ్ సెంటర్ పర్యవేక్షణలో చేపట్టిన రక్తదాన శిబిరంలో 55 మంది ఉద్యోగులు పాల్గొని రక్తదానం చేశారు. యూనిట్ హెడ్, జాయింట్ ప్రెసిడెంట్ సిహెచ్ సీతారాములు, హెచ్‌ఓడి రాజు, ఇతర అధికారులు ముఖ్యఅతిధులుగా రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

పిన్నెల్లిలో సభను జయప్రదం చేయాలి : ఎమ్మెల్యే కాసు

మాచవరం, ఫిబ్రవరి 22: మండలంలోని పిన్నెల్లి గ్రామంలో ఈ నెల 26వ తేదీన నిర్వహించతలపెట్టిన వైసీపీ నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ బహిరంగసభను జయప్రదం చేయాలని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. మాచవరంలో జనసమీకరణలో భాగంగా ఆయన గురువారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో కాసు మాట్లాడుతూ బీసీ సామాజికవర్గానికి ఎంపీ టిక్కెట్ ఇవ్వడం జరిగిందన్నారు. సమావేశంలో మాజీ ఎంఎల్‌సి టీజీవీ కృష్ణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, జడ్పీటీసీ శివయాదవ్, ఉప ఎంపీపీ చింతపల్లి నన్నేసైదా, చల్లగుండ్ల శివ, జానీ, మాచవరం సర్పంచ్ రాగిడి నరేష్, వేమవరం సర్పంచ్ గాదె కనకారెడ్డి, అంబటి కోటయ్య, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు అందజేత


పిడుగురాళ్ల, ఫిబ్రవరి 22: పదవ తరగతి చదివే విద్యార్థినీ విద్యార్థులకు పట్టణంలోని శ్రీ లక్ష్మీ ఫైనాన్స్ అధినేత సాంబశివరావు సహాయంతో యూటీఎఫ్ మోడల్ టెస్టు పేపర్స్‌ను 200 మంది విద్యార్థులకు అందించారు. ప్రతి విద్యార్థి ఉన్నత భవిష్యత్‌కు కళలు కనాలని, ఉన్నత విద్య చదివే విద్యార్థులకు తనవంతు సాయం అందిస్తానని సాంబశివరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయసారథి, శ్రీనివాసరావు, హనుమంతరావు, సాయిబాబు, హెచ్‌ఎం ధనలక్ష్మీ తదితరులున్నారు.

జెట్టిపాలెం ఇన్‌చార్జి సర్పంచ్‌గా నాగమ్మ

రెంటచింతల, ఫిబ్రవరి 22 : మండలంలోని జెట్టిపాలెం గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్‌గా దావులూరి నాగమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఈవోపీఆర్డీ జి.కోటేశ్వరరావు చెప్పారు. ఈమె ఒకటవ వార్డు మెంబర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇప్పటి దాకా 34 నెలల పాటు దావులూరి ఉదయకుమారి సర్పంచ్‌గా వ్యవహరించి అనారోగ్య కారణాలతో పెట్టిన సెలవును డీపీవో భాస్కర రెడ్డి అంగీకరించారన్నారు. ఈనెల 25న ఎమ్మెల్యే పీఆర్కే సమక్షంలో నాగమ్మ ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

● బ్రాహ్మణపల్లిలో యరపతినేనికి నీరాజనం పలికిన మహిళలు



భవిష్యత్తుకు గ్యారంటీ కార్డులను అందజేస్తున్న యరపతినేని శ్రీనివాసరావు తదితరులు

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 22 : రాష్ట్రంలో చంద్రబాబు అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. బ్రాహ్మణపల్లిలో గురువారం రెండో రోజు బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరై యరపతినేనికి పూలతో నీరాజన హారతులు పట్టారు. చంద్రబాబు అధికారంలో వున్నప్పుడు అన్ని వర్గాలకు అందించిన పలు సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆ పథకాలన్నీ తిరిగి కొనసాగిస్తూ అన్ని వర్గాలకు అందజేయడం జరుగుతుందన్నారు. ముస్లిం మైనారిటీ, ఎస్సీ ఎస్టీ బిసి సామాజికవర్గనేతలు వైసీపీ ప్రభుత్వంలో ఎంతగానో నష్టపోయారని గుర్తుచేశారు. పార్టీ శ్రేణులు, మహిళలు యరపతినేనికి హారతులతో గ్రామంలో స్వాగతం పలికారు. యరపతినేనితో పాటు పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గండికోట వెంకటేశ్వర్లు, వడ్డవల్లి సర్వేశ్వరరావు, యక్కల సుబ్బారావు, మేకల సాంబశివరావు, మామిళ్ల అనిల్, శివ, నలుగూరి ప్రసన్న, తోటకూర హసన్, షేక్ జిలాని, గురువర్ధన్, ఉసిరికాయల ఆది, కామిశెట్టి రమేష్, ఖాశింసైదా, మునగా వెంకట్, నరసింహారావు, కరాలపాటి జాని, సాదం హనుమయ్య, సైదా, పర్చూరి వెంకటరమణ, పొదర్తి రాజేశ్వరి, రావి వెంకటరమణ, కత్తి సరోజిని తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 22 : తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడే ఎస్సీల సంక్షేమం ఉంటుందని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఉన్న పథకాలను రద్దు చేస్తూ మరికొన్నింటికి పేర్లు మార్చుకోవడమే తప్ప వైసీపీ ప్రభుత్వం ఎస్సీ సామాజికవర్గానికి తీవ్ర అన్యాయం చేసిందని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. పిడుగురాళ్ల పార్టీ కార్యాలయంలో గురువారం గురజాల నియోజకవర్గ ఎస్సీ మాదిగ సామాజికవర్గ ముఖ్యనేతలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. దళితులకు విదేశీ విద్య, కార్పొరేషన్ రుణాలతో పాటు ఎన్నో పథకాలను తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేయగా వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఉన్న పథకాలను రద్దు చేయటంతో ఎస్సీ సామాజికవర్గం మరింత వెనుకబాటుకు గురైన విషయాన్ని గుర్తు చేశారు. టీడీపీలో అన్ని సామాజికవర్గాల ప్రాధాన్యత ఉంటుందని, అన్నివర్గాలకు పదవుల పంపకంలో తగు న్యాయం జరుగుతుందన్నారు. రేపటి ఎన్నికలలో టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం కచ్చితంగా అధికారంలోకి వస్తుందని, అప్పుడు ఎస్సీ సామాజికవర్గానికి చెందిన పథకాలన్నీ తిరిగి కొనసాగించేందుకు టీడీపీ సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు యరపతినేనిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మందా డేవిడ్, చల్లగుండ్ల బాబు, వర్ల రత్నం, గుండాల ఆనంద్, శేఖర్, కుక్కమూడి జార్జి, గడ్డం శామ్యూల్, గోపాల్‌తో పాటు పలువురు ముఖ్యనేతలు పాల్గొన్నారు.

హోరాహోరీగా ఎడ్ల బల ప్రదర్శన

మాచవరం, ఫిబ్రవరి 22: మాచవరం మండలంలోని మోర్జంపాడు గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణాన్ని పురస్కరించుకొని మూడు రోజులుగా ఇరు రాష్ట్రాల స్థాయిలో ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నారు. గురువారం సబ్‌జూనియర్స్ విభాగంలో నిర్వహించిన పోటీల్లో 9 జతలు పాల్గొనగా బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెం గ్రామానికి చెందిన అత్తోట శిరీష చౌదరి, శివ కృష్ణ చౌదరి, కృష్ణాజిల్లా పెనుమలూరు మండలం యనమలకుదురు గ్రామానికి చెందిన అనంతనేని శ్రీకావ్య, శ్రీమధు కంబైన్డ్ ఎడ్లజత ప్రథమ, గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొండబాలవారిపాలెం గ్రామానికి చెందిన గూడవల్లి లక్ష్మీదీక్షిత చౌదరి ఎడ్లు 3559 అడుగుల దూరాన్ని లాగి రెండవ, ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం బురుజుపల్లి గ్రామానికి చెందిన యరమాల సోహిత్‌రెడ్డి, రెంటచింతల మండలం రెంటాల గ్రామానికి చెందిన చిన్నబోయిన సూర్య అభిషేక్ యాదవ్ కంబైన్డ్ ఎడ్లజత మూడవ స్థానంలో నిలిచాయి. న్యూ కేటగిరి విభాగంలో మొత్తం 11 జతలు పాల్గొనగా హైదరాబాద్‌కి చెందిన మేకా ప్రతీక ఎడ్లు ప్రథమ, ప్రకాశం జిల్లా కంభం మండలం దర్గా గ్రామానికి చెందిన లాయర్ కృష్ణ ఎడ్లు రెండవ, గుంటూరు జిల్లా లింగాయపాలెం గ్రామానికి చెందిన యల్లం సాంబశివరావు ఎడ్లు మూడవ స్థానంలో నిలిచాయి.

నూరు శాతం ఫలితాలే లక్ష్యం : హెచ్‌ఎం

విజయపురిసౌత్, ఫిబ్రవరి 22 : రానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఫలితాలే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు మాచర్ల మండలం కొప్పునూరు జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎం నాగమణి తెలిపారు. హైస్కూల్‌లో గురువారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాగా గ్రామ తనిఖీలో భాగంగా మాచర్ల రూరల్ సీఐ రమేష్, విజయపురిసౌత్ ఎస్‌ఐ కొండారెడ్డిలు హైస్కూల్‌ను సందర్శించారు. అనంతరం అధికారులను దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలు రాజు, అప్పారావు, మధుబాబు, పెదయూసఫ్, నారాయణ, రామ్మోహన్, ప్రసాద్, గుర్రపు అంకాలు, పెద ఆంజనేయులు, లక్ష్మమ్మ, అపర్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శివరాత్రికి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలి : ఎంపీపీ

రెంటచింతల, ఫిబ్రవరి 22 : కృష్ణానది ఒడ్డున గల సత్రశాలలో మార్చి 8న నిర్వహించబోయే శివరాత్రికి వచ్చే భక్తులకు ఏ విధంగా ఏర్పాట్లు చేయాలనే దానిపై వివిధ శాఖల అధికారులతో గురువారం మండల పరిషత్ హాలులో ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ బి.బ్రహ్మారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ మాట్లాడుతూ నదిలో గజ ఈతగాళ్లను నియమించడం అదనంగా 4 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాట్లు చేయడం, ప్రత్యేక క్యూలైన్లు, దాహార్తిని తీర్చడానికి ట్యాంకర్లు, పార్కింగ్ ప్రదేశాలు, వైద్య ఆరోగ్య శిబిరం, జల్లు స్నానం, ఆర్‌అండ్‌బి రహదారికి మరమ్మతులు తదితర విషయాలపై కూలంకషంగా చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శంకరరావు, తహసీల్దార్ ఎస్.రామమోహనరావు, ఈవో నెమలిరెడ్డి, ఎస్‌ఐ నారాయణరెడ్డి, ఆర్టీసీ డీఎం పిచ్చయ్య, డాక్టర్ కృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి : సీడీపీవో

నకరికల్లు, ఫిబ్రవరి 22 : బాల్య వివాహాలను అరికట్టాలని సత్తెనపల్లి సీడీపీవో టీ.శ్రీలత అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాల్య వివాహాలపై గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, బాలికలకు, బాలికల తల్లిదండ్రులకు బాల్య వివాహాల వల్ల కలిగే కష్టనష్టాల గురించి అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సీడీపీవో సంతోష్ కుమారి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, దేవి నాగమణి, జే.ఆనంద కుమారి, ఎస్‌కే రమీజాన్, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, బాలికలు పాల్గొన్నారు.

● గురజాలటౌన్, ఫిబ్రవరి 22: భేటి బచావో.. భేటి పడావో కార్యక్రమంలో భాగంగా గురువారం చర్లగుడిపాడు ఎంపీపీ స్కూల్ వద్ద బాల్య వివాహాల నిరోధక చట్టంపై సూపర్‌వైజర్ అరుణశ్రీ అవగాహన కల్పించారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సీడీపీవో రుక్సానా బేగం, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సమ్మక్క సారక్కలను దర్శించుకున్న పిన్నెల్లి సోదరులు

మాచర్ల, ఫిబ్రవరి 22 : తెలంగాణ రాష్ట్రం మేడారంలో ఉన్న సమ్మక్క, సారక్కలను గురువారం ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో వారు పాల్గొని మొక్కుబడులు తీర్చుకున్నారు.

నిదానంపాటి అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపు

దుర్గి, ఫిబ్రవరి 22 : మండలంలోని అడిగొప్పులలో ఉన్న నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి హుండీ ఆదాయం గురువారం లెక్కించారు. మొత్తం రూ.12,01,375 ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి, అసిస్టెంట్ కమిషనర్ సైదమ్మబాయి తెలిపారు. 44 రోజులపాటు అమ్మవారిని దర్శించుకున్న భక్తులు కానుకల రూపేణా సమర్పించిన ఆదాయంగా తెలిపారు. కారంపూడి గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి పప్పుల కృష్ణంరాజు పర్యవేక్షించారు. కార్యక్రమంలో కరాలపాటి సుబ్బారావు, కలవల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తుమ్మకోటలో మిర్చి పంట కోత ప్రయోగం

రెంటచింతల, ఫిబ్రవరి 22 : మండలంలోని తుమ్మకోట గ్రామంలో మిర్చిలో పంట కోత ప్రయోగం నిర్వహించినట్లు ఏవో బోయపాటి బ్రహ్మారెడ్డి చెప్పారు. దిరిసినాల రమాదేవికి చెందిన 531 సర్వే నెంబర్‌లో 5 మీటర్ల విస్తీర్ణంలో తొలి కోత ఎకరాకు మిర్చి 7.5 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

25న డ్యాన్స్ బేబి డ్యాన్స్

దుర్గి, ఫిబ్రవరి 22 : దుర్గిలో ఉన్న పునీత జోజప్ప వార్షిక మహోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 25వ తేదీన డ్యాన్స్ బేబి డ్యాన్స్ పోటీలు నిర్వహించనున్నారు. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో ఈ పోటీలు జరగనున్నాయి. వివరాలకు సెల్: 9502473403, 7993262158లను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ పూర్తి చేయాలి

నకరికల్లు, ఫిబ్రవరి 22 : ప్రభుత్వం జారీ చేసిన ఆరోగ్య శ్రీ కార్డులను గ్రామ వలంటీర్లు శుక్రవారం నాటికి పంపిణీ పూర్తి చేయాలని ఎంపీడీవో డీ.జయ మణి ఆదేశాలు జారీ చేశారు. ఆమె గురువారం నకరికల్లు మండలంలోని కుంకలగుంట-1, 2 సచివాలయాలను, చీమలమర్రి, కండ్లకుంట గ్రామ సచివాలయాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. శుక్రవారంలోగా ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీని పూర్తి చేయని వలంటీర్లపై, సమయపాలన పాటించని సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీడీవోతో పాటు బాషా పాల్గొన్నారు.

నేటి నుంచి మాఘ పౌర్ణమి ప్రత్యేక పూజలు

నకరికల్లు, ఫిబ్రవరి 22 : మాఘ పౌర్ణమి ఏకాహం పురస్కరించుకొని నకరికల్లు కొండపై కొలువై ఉన్న చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి సమేత లక్ష్మీనరసింహా స్వామి దేవాలయంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ తెలిపింది. శుక్రవారం గ్రామోత్సవం నిర్వహించనున్నారు.

ఫిరోజీ రుషి గ్రంథావళి పుస్తకావిష్కరణ

సత్తెనపల్లి, ఫిబ్రవరి 22 : శ్రీ ఫిరోజి రుషీంద్రుల బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం రాత్రి శ్రీ ఫిరోజీ రుషి గ్రంథావళి అనే పుస్తకాన్ని ఉపాధ్యాయుడు మంచికంటి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇనగంటి సుబాష్ చంద్రబోస్, పీ.భాను ప్రసాదు, మురళీ, రాధాకృష్ణమూర్తి, శ్రీ హర్షిణి, కొటారి ప్రసాదు, శివ కోటి, సాంబేలు, విజయ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

పెనుముచ్చు రామారావును కలసిన ఎంపీ

పెదకూరపాడు, ఫిబ్రవరి 22 : సత్తెనపల్లి మార్కెట్ యార్డు కమిటీ మాజీ ఛైర్మన్, గారపాడుకు చెందిన పెనుముచ్చు రామారావును ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు గురువారం ఆయన గృహంలో కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు బండారు నవీన్, మక్కెన సాగర్, పెనుముచ్చు రమేష్ తదితరులు ఉన్నారు.

సొంత పార్టీ వ్యక్తి పైనే వైసీపీ కార్యకర్తల దాడి

● నలుగురు కలసి జెండా కర్రలతో చితక కొట్టిన ఉన్మాదం



కోటేశ్వరరావు

క్రోసూరు, ఫిబ్రవరి 22 : సొంత పార్టీ వ్యక్తిపై వైసీపీ కార్యకర్తలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మండలంలోని ఎర్రబాలెంలో గురువారం సాయంత్రం జరిగింది. ఈ దాడిలో సత్తెనపల్లికి చెందిన కే.కోటేశ్వరరావు(40) తీవ్రంగా గాయపడ్డాడు. సేకరించిన వివరాల ప్రకారం.. క్రోసూరు మార్కెట్ యార్డులో నరసరావుపేట పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి అనీల్ కుమార్ యాదవ్ పాల్గొనే బీసీ సదస్సు జరగనుంది. ఈ సదస్సు కోసం పీసపాడు నుంచి సభాస్థలి మార్కెట్ యార్డు వరకు మోటారు బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొనేందుకు సత్తెనపల్లికి చెందిన వైసీపీకి కార్యకర్త కే.కోటేశ్వరరావు కూడా బయలు దేరాడు. ర్యాలీ ఎర్రబాలెం గ్రామం వద్దకు చేరుకుంది. రోడ్డు పక్కన పాతి ఉన్న వైసీపీ జెండాను తన బండికి కట్టుకొనేందుకు కోటేశ్వరరావు ప్రయత్నించాడు. ఈ క్రమంలో పక్కనే ఉన్న వైసీపీ కార్యకర్తలకు జెండా తగిలింది. దీంతో రెచ్చిపోయిన నలుగురు వైసీపీ ఉన్మాదులు కోటేశ్వరరావును చితకబాదారు. తలకు బలమైన గాయమైంది. అతన్ని వెంటనే క్రోసూరు పీహెచ్‌సీకి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించారు. అనంతరం 108 అంబులెన్స్‌లో సత్తెనపల్లికి తరలించారు. పొరపాటున తగిలిందని, తనను వదిలి వేయండని ఎంత బతిమలాడినా దాడి చేసిన వారు వినలేదని, జెండా కర్రలతో విచక్షణా రహితంగా కొట్టారని కోటేశ్వరరావు తెలిపారు. ఇంతకాలం ప్రతిపక్ష పార్టీలపై దాడులు నిర్వహిస్తున్న వైసీపీ ఉన్మాదులు సొంత పార్టీ వారిపై కూడా దాడులు మొదలు పెట్టారని స్థానికులు చెప్పుకుంటున్నారు.

ఘనంగా జగన్నాథస్వామి దేవాలయ వార్షికోత్సవం

ముప్పాళ్ళ, ఫిబ్రవరి 22 : మండలంలోని చాగంటివారిపాలెంలో ఉన్న సుభద్ర బలభద్ర సహిత శ్రీ జగన్నాధస్వామి పుష్కర కుంభాభిషేక 12వ వార్షిక వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. చాగంటివారిపాలెం, ముప్పాళ్ళ గ్రామాలతోపాటు చుట్టుప్రక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటిరోజు 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ జరిగింది. వేడుకలు ఈనెల 26వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు ఏయస్‌కేవి రంగారెడ్డి తెలిపారు.

నేడు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి కళ్యాణం

ముప్పాళ్ళ ఫిబ్రవరి 22 : మండలంలో మాదలలో శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి కల్యాణం శుక్రవారం జరుపనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. దంపతులు పీటలమీద కూర్చుని కళ్యాణ వేడుకలు నిర్వహిస్తారని, అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహిస్తామని వారు తెలిపారు.

పవన్ కళ్యాణ్ మాటలు విచిత్రంగా ఉన్నాయి : అంబటి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 22 : పవన్ కళ్యాణ్ మాటలు చాలా విచిత్రంగా ఉన్నాయని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పొత్తులో ఉండి నేతలతో చివాట్లు తిన్నానని పవన్ కళ్యాణ్ చెప్పుకుంటున్నారన్నారు. పవన్ కళ్యాణ్ లాంటి అనైతికమైన రాజకీయ వేత్త దేశంలోనే లేరన్నారు. పవన్ కళ్యాణ్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, పవన్ కళ్యాణ్, చంద్రబాబును జన సైనికులు నమ్మవద్దని ఆయన కోరారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

కారంపూడి, ఫిబ్రవరి 22 : తమ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్నట్లు యూనియన్ మేనేజర్ భాస్కరరావు అన్నారు. కారంపూడిలో యూనియన్ బ్యాంకు ఏర్పాటు చేసి పదేళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ ఈ పదేళ్లలో వంద కోట్ల బిజినెస్ చేసినట్లు చెప్పారు. చిన్న వ్యాపారులకు సైతం ఆర్థికంగా రుణ అవసరాలను తీర్చామన్నారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్‌నాయక్, దత్తత్రేయ షిండే, గోపిచంద్, జ్యోతి, ఏడుకొండలు, భాస్కరాచారి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



3వ వార్డులో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కన్నా లక్ష్మీనారాయణ, టీడీపీ నేతలు, కార్యకర్తలు

రాష్ట్రాన్ని దోచుకుంటున్న సీఎం జగన్ : కన్నా

సత్తెనపల్లి, ఫిబ్రవరి 22 : రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని 3వ వార్డులో గురువారం రాత్రి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్రాన్ని దోచుకున్నారన్నారు. ప్రజలపై పన్నుల భారం మోపాడన్నారు. అన్ని వర్గాల ప్రజలను వైఎస్ జగన్ మోసం చేశాడన్నారు. ఈ సైకో ముఖ్యమంత్రిని సాగనంపేందుకు ప్రజలు సిద్ధం కావాలన్నారు. అమరావతి రాజధానిగా కొనసాగాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు రావాలన్నా జనసేన, టీడీపీ ఉమ్మడి ప్రభుత్వాన్ని తెచ్చుకోవాలన్నారు. వార్డులో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కన్నాకు ఘన స్వాగతం పలికారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికి తిరిగి టీడీపీ మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయన వెంట టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు తాతా జయ ప్రకాష్ నారాయణ, టీడీపీ నేతలు చౌట శ్రీనివాసరావు, ఆతుకూరి నాగేశ్వరరావు, నూర్ బాషా జానీ బాబు, పోట్ల ఆంజనేయులు, శంకర్ నాయక్, పురుషోత్తం నాయక్, సైదా నాయక్, సురేష్ నాయక్, ఎలినేడి లక్ష్మీతులసీ, రాంబో బుడే, బండారు నాగరాజు, బొక్కా సంగీతరావు, పేరం అనిత, అంబిక, పమిడి రామ దుర్గా, జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నేత్రాలపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి : కలెక్టర్



కోటా సైదయ్య కంటి వైద్యశాలను ప్రారంభిస్తున్న కలెక్టర్ శివ శంకర్ తదితరులు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 22 : నేత్రాలపై ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఎల్.శివ శంకర్ అన్నారు. పట్టణంలోని చిన్న మసీదు సెంటర్‌లో ఏర్పాటు చేసిన శ్రీ కోట సైదయ్య కంటి వైద్యశాలను గురువారం ఆయన ప్రారంభించారు. సత్తెనపల్లిలో అత్యాధునిక కంటి పరికరాలతో ప్రజలకు అందుబాటులో వైద్యశాలను ఏర్పాటు చేసిన డాక్టర్లను ఆయన అభినందించారు. ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ మందుల షాపును, కళ్ళజోళ్ళ షాపును ప్రారంభించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ రవి కుమార్ ఓపీ గదిని, డాక్టర్ రామలింగారెడ్డి ఆపరేషన్ థియేటర్‌ను, డాక్టర్ పొట్టి సుధాకర్ స్కాన్ రూమ్‌ను ప్రారంభించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కంటి డాక్టర్ అళ్ళ స్థిమితను వారు కోరారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు డాక్టర్లు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం అజాద్‌కు ఘన నివాళి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 22 : విద్యా శాఖ మంత్రిగా అబుల్ కలాం అజాద్ అందించిన సేవలు మరువలేనివని టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని టీడీపీ ప్రజా వేదికలో గురువారం మౌలానా అబుల్ కలాం అజాద్ వర్ధంతిని కన్నా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ అజాద్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు సయ్యద్ రాంబో బుడే, చౌట శ్రీనివాసరావు, సయ్యద్ మాబూ, చిన అబ్దుల్ నబీ, షేక్ ఆదాం, షేక్ ముస్తఫా, సుభానీ, ఆతుకూరి నాగేశ్వరరావు, గుజ్జర్లపూడి సతీష్, చుక్కపల్లి కొండలు, దరియా, జోరిగే శ్రీనివాసరావు, ఫైనాన్స్ బాజీ తదితరులు పాల్గొన్నారు. పాత బస్టాండ్‌లో బీసీ, మైనార్టీ నాయకులు అబుల్ కలాం వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓర్సు శ్రీనివాసరావు, గుంజి విజయ్, టైలర్ జానీ, ప్రత్తిపాటి హరేకృష్ణ, పిక్కిలి రత్తయ్య, నాగేశ్వరరావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు వైసీపీ ప్రభుత్వం చేసిందేమి లేదు

● టీడీపీ ఆర్యవైశ్య నేతలు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 22 : ఆర్యవైశ్యులకు వైసీపీ ప్రభుత్వం చేసింది ఏమి లేదని టీడీపీ ఆర్యవైశ్య నేతలు అన్నారు. పట్టణంలోని టీడీపీ ప్రజా వేదికలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేతలు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికాభివృద్ధికి చేయూతనిచ్చిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పటికి నిధులు మాత్రం కేటాయించలేదన్నారు. కార్పొరేషన్ చిరునామా ఎక్కడ ఉందో కూడా తెలియని పరిస్థితి అన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో ఆర్యవైశ్యులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ఆర్యవైశ్యులు సిద్దంగా ఉన్నారన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. సమావేశంలో దివ్వెల శ్రీనివాసరావు, పోతుగంటి నరసింహారావు, దేవతి శివ ప్రసాదు, బాలనాగు శివ కోటేశ్వరరావు, తవ్వా హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అంబటి రాంబాబుకు ఓటమి భయం : కొర్రపాటి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 22 : సత్తెనపల్లిలో వైసీపీ నేతలంతా టీడీపీలో చేరుతుండటంతో మంత్రి అంబటి రాంబాబుకు ఓటమి భయం పట్టుకొని కన్నాపై విమర్శలు చేస్తున్నారని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు కొర్రపాటి సురేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చందాలు వసూలు చేయటం కోసమే మంత్రి అంబటి రాంబాబు తన నియోజకవర్గంలో అనీల్ కుమార్ యాదవ్‌ను తిప్పుతున్నారన్నారు. టీడీపీ హయాంలో కాపులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దానిని అమలు చేయలేదన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తే వైసీపీ అధికారంలోకి వచ్చాక దాన్ని 24 శాతంకు తగ్గించి బీసీలకు అన్యాయం చేసిందన్నారు.

వైభవంగా ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ పునఃప్రతిష్ఠ



విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకరరావు, శివాజీ తదితరులు

పెదకూరపాడు, ఫిబ్రవరి 22 : మండలంలోని గారపాడులో పునర్నిర్మించిన ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ ప్రతిష్ఠ గురువారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఉదయం 9.35 గంటలకు యంత్ర ప్రతిష్ఠ, బింబ ప్రతిష్ఠ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠ, విమాన గోపుర కలశ ప్రతిష్ఠ, మహా పూర్ణాహుతి, ప్రాణ ప్రతిష్ఠ, ప్రథమ అర్చన తదుపరి స్వామి వారి విశేష దర్శనాన్ని నిర్వహించారు. సీతారామ శాంతి కళ్యాణం, వేద ఆశీర్వచనం, పండిత సత్కారాలను ఘనంగా నిర్వహించారు. ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గణేష్ మాధవ్‌రావు, కార్యదర్శి కంకణాల శివాజీలు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లను నిర్వహించారు. ఈ ప్రతిష్ఠా మహోత్సవంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. అనంతరం మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

విలేకరులపై దాడులు విష సంస్కృతిని ప్రోత్సహించటమే

● క్యాప్ స్వచ్ఛంద సంస్థ నాయకులు

క్రోసూరు, ఫిబ్రవరి 22 : విలేకరులపై, మీడియా సంస్థలపైన, కార్యాలయాల పై దాడులను ప్రోత్సహించటం విష సంస్కృతిని ప్రోత్సహించటమేనని క్యాప్ స్వచ్ఛంద సంస్థ నాయకులు గురువారం పేర్కొన్నారు. పరిపాలన వ్యవస్థలో పత్రికా రంగం ఫోర్త్ ఎస్టేట్‌గా పిలువబడుతుందని, అధికార పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు మీడియాపై పాశవిక దాడులకు ఒడి గట్టడం దుర్మార్గం అన్నారు. ఇటువంటి వారికి రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెపుతారని వారు తెలిపారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి దాడులకు పాల్పడ్డ వారిపై కఠిన సెక్షన్‌లు కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో క్యాప్ సంస్థ ప్రతినిధులు వడ్లమూడి బాలకృష్ణ, చౌట శ్రీను, వెంకటరావు, శివ శంకర్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

జంగాలపల్లిలో యువకుడు అనుమానాస్పద మృతి

నూజెండ్ల, ఫిబ్రవరి 22: మండలంలోని జంగాలపల్లిలో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతిచెందిన సంఘటన గురువారం ఉదయం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మాసిపోగు మరియదాసు (40) బుధవారం రాత్రి 11గంటల సమయంలో తన ఇంటి నుంచి ఫోన్ మాట్లాడేందుకు తల్లికి చెప్పి బయటకు వెళ్ళాడు. ఇంటి నుంచి బయటకు వచ్చిన మరియదాసు గ్రామంలోని మాసిపోగు మరియమ్మ ఇంటి వద్ద మృతి చెంది ఉన్నాడు. విషయం తెలుసుకున్న వినుకొండ రూరల్ సీఐ యూ సుధాకర్‌బాబు, ఎస్ఐ లక్ష్మీనారాయణ రెడ్డి మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉండగా భార్య బుల్లెమ్మతో మనస్పర్థలు ఉండటంతో ఆమె పుట్టింటి వద్ద ఉంటుంది. తల్లి పున్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఐనవోలు ఎస్ఐ లక్ష్మీనారాయణరెడ్డి తెలిపారు.

నాగార్జున సాగర్ కుడి ప్రధాన కాలువ కట్టపై...

ఈపూరు, ఫిబ్రవరి 22: యువకుడు అనుమానాస్పదస్థితిలో మృతిచెందిన సంఘటన నాగార్జున సాగర్ కుడి ప్రధాన కాలువ కట్టపై అగ్నిగుండాల సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొల్లాపల్లి మండలం మాలపాడుకు చెందిన భూక్యా తులసీనాయక్ (41) అగ్నిగుండాల సమీపంలో మిర్చి సాగు చేశాడు. ప్రతిరోజు బైక్‌పై పొలం వచ్చి సాయంత్రం ఇంటికి వెళ్తుంటాడు. గురువారం సాయంత్రం కాలువ కట్టపై అనుమానస్పద స్థితిలో మృతి చెంది ఉండటాన్ని గుర్తించిన కొందరు రైతులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న వినుకొండ రూరల్ సీఐ యు సుధాకర్ బాబు, ఈపూరు ఎస్ఐ ఎస్‌కే మహమ్మద్ ఫిరోజ్‌లు మృతదేహాన్ని పరిశీలించగా తలపై బలమైన గాయం ఉన్నట్లు గుర్తించారు. బండరాయితో కొట్టి హత్య చేసినట్లుగా అనుమానం వ్యక్తంచేశారు. మృతుడు బైక్ సంఘటనా స్థలానికి సుమారు అర కిలోమీటర్ దూరంలో పెట్రోల్ పోసి తగలబెట్టి ఉంది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య వాహిభాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



వినుకొండ ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలును కలిసి అభినందనలు తెలుపుతున్న పెదకంచర్ల రైతులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన

ఎంపీకి కృతజ్ఞతలు తెల్పిన మాజీ ఎమ్మెల్యే మక్కెన

వినుకొండటౌన్, ఫిబ్రవరి 22: పట్టణంలోని జరిగిన వివిధ శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలును మండలంలోని పెద కంచర్ల గ్రామానికి చెందిన రైతులతో పాటు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెదకంచర్లలోని చెరువుకు వచ్చే ఆయకట్టు సప్లయ్ చానల్‌పై ఎంపీ ల్యాండ్స్ నుంచి రూ.20లక్షలతో కాజ్‌వే నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయడంపై వారు ఈ సందర్భంగా ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం ద్వారా సుమారు 100ఎకరాలకు చెందిన రైతులకు మేలు జరుగుతుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే గోపిరెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నా: గోనుగుంట్ల

రొంపిచర్ల, ఫిబ్రవరి 22: ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్న రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు గురువారం తెలిపారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి చర్చకు తాను సిద్ధమని తెలిపారు. సమయం, తేదీ ఎమ్మెల్యేనే చెప్పాలన్నారు. ఎమ్మెల్యే అవినీతి గురించి, టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి వైసీపీ నాయకులతో చెప్పిస్తానన్నారు.



అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

ప్రధాన కూడళ్లలో ఎయిడ్స్‌పై కళాజాత

వినుకొండ, ఫిబ్రవరి 22: రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంస్థ విజయవాడ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం ద్వారా కళాజాత బృందం పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో ఎయిడ్స్‌పై ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 15వ తేదీ నుంచి 29వ తేదీ వరకు పల్నాడు జిల్లాలో రెండు కళాజాత బృందాలతో హెచ్ఐవీ, ఎయిడ్స్, సుఖ వ్యాధులు, రక్తదానం తదితర అంశాలపై నాటక ప్రదర్శనలతో అవగాహన కల్పిస్తున్నారు. కార్యక్రమంలో వీర్నాల మల్లికార్జునరావు, ఆనంద్ బెంజిమెన్, సురేష్, వినుకొండ ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వలంటీర్లకు వందనం కార్యక్రమం

వినుకొండ, ఫిబ్రవరి 22: మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న వలంటీర్లకు వందన కార్యక్రమం స్థానిక జాషువా కళాప్రాంగణం ఆవరణలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో వలంటీర్లది ముఖ్యపాత్ర అన్నారు. గ్రామాల్లో ప్రతి 50ఇళ్ల వారి బాగోగులు చూస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలా పనిచేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుతో పాటు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులపై విమర్శల వర్షం కురిపించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణపై అవగాహన

వినుకొండ టౌన్, ఫిబ్రవరి 22: మండలంలోని నరగాయపాలెం సెక్టారు పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలో బాల్య వివాహాల నివారణపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 2006 బాల్యవివాహాల నిషేధిత చట్టం గురించి తెలిపారు. అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 సంవత్సరాలు దాటిన తరువాత మాత్రమే వివాహాలు జరిపించాలన్నారు. బాల్యవివాహాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రోత్సహించినా, హాజరైన వారికి జైలుశిక్షతో పాటు లక్ష రూపాయలు జరిమానా విధించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎం.నాగరాజకుమారి, పాఠశాల హెచ్‌ఎం బి.యలమందరావు, కార్యకర్తలు సుజాత, ఆరోగ్యం, ఏఎన్‌ఎం అంజాబీ, సీహెచ్‌వో సామ్రాజ్యం, ఆశ వర్కర్లు శ్రీదేవి, శైలజ, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

వినుకొండ, ఫిబ్రవరి 22: మండలంలోని నడిగడ్డ జడ్పీహెచ్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జేఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మునిరెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు నారాయణరావు, చంద్రశేఖర్, హెచ్‌ఎం హేమంత్‌కుమార్, నాగేశ్వరరావు, మహమ్మద్ పాల్గొన్నారు.

వైసీపీ ప్రజావ్యతిరేక విధానాలపై బీజేపీ ప్రజాపోరు యాత్ర

ఈపూరు, ఫిబ్రవరి 22: కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేస్తూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై బీజేపీ ప్రభుత్వం ప్రజాపోరు యాత్ర చేపట్టిందని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు తెలిపారు. మండలంలోని కొండ్రముట్ల, కొచ్చెర్ల, అగ్నిగుండాల, ఈపూరు గ్రామాలలో గురువారం ప్రజాపోరుయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందంటే కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అన్నారు. సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ జి.శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మేడం రమేష్, కో-కన్వీనర్ వీరయ్య, మండల అధ్యక్షుడు వేమా ఏడుకొండలు, శావల్యాపురం మండల అధ్యక్షుడు పూరేటి పేరయ్యలు పాల్గొన్నారు.

200 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

- మాజీ ఎంపీపీ బొల్లా వెంకటకోటయ్య చేరికతో టీడీపీలో నూతన ఉత్సాహం
- జీవితాలకు భద్రత కలగాలంటే జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలి: జీవీ

వినుకొండ, ఫిబ్రవరి 22: జీవితాలకు భద్రత కావాలంటే జగన్‌రెడ్డి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఈపూరు మండలం అంగలూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బొల్లా వెంకటకోటయ్య, అతని కుమారులు శ్రీను, రమేష్‌ల ఆధ్వర్యంలో గోళ్ల నాగేశ్వరరావు, యరసాని కోటయ్య, అంకులు, సన్నెబోయిన వెంకటనారాయణ, వంగల శ్యామల, జి.చంద్రశేఖర్, మాచర్ల వెంకటరత్తయ్య, జి.ఇశ్రాయేలుతో పాటు అగ్నిగుండాల గ్రామానికి చెందిన షేక్ ఇమ్మష, పీరుసాహెబ్, బాలసైదులు, నాసర్, జాన్‌సైదులు, అబ్దుల్లా, బాలసైదులు, వినుకొండ మండలం నడిగడ్డ గ్రామానికి చెందిన మారాబత్తుల పెదకోటయ్య, జి.బ్రహ్మయ్య, గోవిందయ్య, బొడ్డుపల్లి చినవెంకయ్యతో పాటు మొత్తం 200మంది కుటుంబాలు గురువారం వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదినేని ఆంజనేయులు, తిరుమలశెట్టి బాలయ్య, జగ్గారావు, కర్నాటి వెంకటరెడ్డి, ముత్తినేని ఏడుకొండలు, గన్నమనేని వెంకయ్య, కాటం కోటేశ్వరరావు, మద్దుకూరి రాంబ్రహ్మం, ఆకుమళ్ల ఖాశీం, వజ్రాల కృష్ణారెడ్డి, బోడెపూడి గోవిందరాజులు, పొలడుగు వెంకటేశ్వర్లు, మాదాల కృష్ణ, మేడా వెంకటఅశోక్, యర్రంరెడ్డి అంజిరెడ్డి, మక్కెన రమేష్, కర్లకుంట వెంకటనర్సయ్య, యూనిట్ ఇన్‌చార్జి అత్తలూరి మల్లికార్జున, గ్రామపార్టీ అధ్యక్షులు బోడెపూడి వీరాంజి, గాయం శివ, మల్లారెడ్డి, చెన్నకేశవులు, హరి, నర్సిరెడ్డి, పురుషోత్తం, శంకర్, ఉపేంద్రరెడ్డి, శంకర్‌రెడ్డి, చంద్రశేఖర్, రాజశేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



అంగలూరుకు చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ బొల్లా వెంకటకోటయ్యను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆంజనేయులు

కందిలో వెర్రి తెగులుకు సకాలంలో సస్యరక్షణ చేయాలి

- జిల్లా వనరుల కేంద్రం శిక్షణ కోఆర్డినేటర్ శివకుమారి

శావల్యాపురం, ఫిబ్రవరి 22: కంది పంటకు వ్యాపించే వెర్రితెగులు నివారణకు రైతులు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేయాలని జిల్లా వనరుల కేంద్రం శిక్షణ కోఆర్డినేటర్ శివకుమారి అన్నారు. శావల్యాపురం రైతులు కొండారెడ్డి 8 ఎకరాలలో, సుకుందరావు 3 ఎకరాలలో కందిపంట సాగుచేయగా వెర్రితెగులు సోకడంతో పూర్తిగా దెబ్బతింది. ఎంఏవో ఇచ్చిన సమాచారం మేరకు దెబ్బతిన్న రైతులపొలాన్ని శివకుమారి గురువారం పరిశీలించారు. ఎకరాకు రూ.20వేల చొప్పున పెట్టుబడిపెట్టి నష్టపోయామని రైతులు అధికారులతో ఆవేదన వ్యక్తం చేశారు. శివకుమారి మాట్లాడుతూ నల్లి ద్వారా వెర్రి తెగులు వ్యాపిస్తుందని, మొక్కలో మొదట కొన్ని కొమ్మల కొచ్చి సస్యరక్షణ చేయకపోతే మొక్క మొత్తానికి వ్యాపిస్తుందన్నారు. నల్లి తెగులు రాకుండా 60రోజులకోసారి నీళ్లలో కరిగే గంధకాన్ని స్ప్రే చేయాలని, తెగులు వచ్చిన తర్వాత ప్రోఫార్‌గైట్ మందును పిచికారీ చేయాలన్నారు. పంటకోత ప్రయోగాల ద్వారా వచ్చిన దిగుబడులను బట్టి వెర్రి తెగులుతో దెబ్బతిన్న పొలాలకు కూడా పంట నష్టపరిహారం వర్తిస్తుందన్నారు. ఎంఏవో పల్లపోతు ప్రవీణ్ మాట్లాడుతూ కంది పంటను రైతు భరోసా కేంద్రాలలో ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, గురువారం కందులు క్వింటా రూ.9745 ధర పలికిందన్నారు. గోతాలు, కూలీలు, బాడుగులు కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. వీఏఏలు ఇర్మియా, బ్లెస్సీ తదితరులు పాల్గొన్నారు.



శావల్యాపురంలో కంది పొలాన్ని పరిశీలిస్తున్న శివకుమారి



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

రైతుల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి

- ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట రూరల్, ఫిబ్రవరి 22: రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నరసరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నరసరావుపేట మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన శనివారపు వాసుదేవ రెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమం గురువారం మార్కెట్ యార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అందించేందుకు రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. రైతులు సాగుచేస్తున్న పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం దగ్గర నుంచి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించడం వరకు మొత్తం రైతుభరోసా సిబ్బంది రైతులకు అండగా నిలబడటం జరుగుతుందన్నారు. నరసరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శనివారపు వాసుదేవరెడ్డి, వైస్‌చైర్మన్‌గా పులుసు అన్నపూర్ణమ్మ, కమిటీ సభ్యులుగా నూతలపాటి స్వరూప, కాసు కృష్ణవేణి, బాసల స్వరాజ్యం, పేరుబోయిన రామయ్య నక్కా వెంకట కోటేశ్వరరావు, బత్తుల లక్ష్మీపద్మలత, షేక్ బీబీఆషా, తడికమళ్ళ చిన వెంకట నరసయ్య, తాతపూడి కవిత మాధురి, కుంభ శ్రీనివాసరావు, పెనుగొండ ప్రభాకర్, బచ్చు రామనాగేశ్వరరావు, తడికమళ్ళ చిన్న హనుమంతరావు తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో పల్నాడు అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్, ఎంపీపీ మూరబోయిన సుబ్బాయమ్మ శ్రీనివాసరావు, వంపుగుడి జానకయ్య, కనక పుల్లారెడ్డి, మోరె రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రొంపిచర్లలో ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తాం

రొంపిచర్ల, ఫిబ్రవరి 22: మండల కేంద్రమైన రొంపిచర్లలో ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం పేర్కొన్నారు. రూ.4.30కోట్ల వ్యయంతో నిర్మించిన తాగునీటి చెరువు దేవుడు మాన్యం కాలనీలోకి నీటి సరఫరాను ఆయన ప్రారంభించారు. రూ.3.50 నిధులతో రాబోయే రోజుల్లో ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. గత 50సంవత్సరాల నుంచి గ్రామంలో తాగునీరు సరఫరా చేయలేదని, వైసీపీ ప్రభుత్వ హయాంలో తాగునీరు ఇస్తున్నామన్నారు. టీడీపీ ఇన్‌చార్జ్ అరవిందబాబు గుడ్డ కాల్చి మీదవేసే విధంగా నిందలు వేస్తున్నారన్నారు. గోనుగుంట్ల కోటేశ్వరరావు వైసీపీ ప్రభుత్వాన్ని, అభివృద్ధిని ప్రశ్నించటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

బయోచార్ తయారీ విధానంపై రైతులకు అవగాహన

కారుమంచి (శావల్యాపురం) ఫిబ్రవరి 22: వర్షాధార పంటలకు రెండు నెలలపాటు నీటి తడులు అందకపోయినా పొలాల్లో పంటను సాగుచేసే ముందుగా బయోచార్ సేంద్రియ ఎరువును వేయడం వలన పంటలు దెబ్బతినకుండా ఉంటాయని ఐసీటీ ఎన్ఎఫ్ఏ అప్పలరాజు అన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో భాగంగా మండలంలోని కారుమంచిలోని రైతులకు గురువారం బయోచార్ తయారీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అప్పలరాజు మాట్లాడుతూ ఎకరాకు 100కేజీల కట్టెబొగ్గు, 100కేజీల మగ్గబెట్టిన పశుపేడ, 2కేజీల బెల్లం, కొంత పుట్టమట్టిని వేసి బాగాకలపి మగ్గబెడితే బయోచార్ తయారవుతుందన్నారు. బొగ్గులో ఉండే కర్బన్ శాతం నెమ్మును కొన్ని రోజులపాటు తగ్గకుండా ఉంచుతుందన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలంటే రైతులు క్రిమిసంహారక మందుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలన్నారు. హెచ్ఆర్ ఎన్ఎఫ్ఏ సౌజన్య ట్రైనర్ తిరుపతిరావు, వీహెచ్ఏ ప్రసాదు, క్లస్టర్ ఇన్‌చార్జిలు కోటేశ్వరరావు, శివలక్ష్మి, లక్ష్మీదుర్గ, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



బయోచార్ తయారీపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

గుర్రంవారిపాలెంలో 'ఇంటింటికీ తెలుగుదేశం'

శావల్యాపురం, ఫిబ్రవరి 22: టీడీపీ, జనసేన ఉమ్మడి మినీమ్యానిఫెస్టోలోని ఆరు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు కొత్తలూరు పంచాయతీ పరిధిలోని గుర్రంవారిపాలెంలో బుధవారం రాత్రి ప్రారంభించారు. టీడీపీ మండలాధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఆరు పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. సాంబశివరావు మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబు ఆరు పథకాలను మినీ మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందన్నారు. టీడీపీ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేసి ఆదుకోవడం జరిగిందని, వైసీపీ ప్రభుత్వం వారికి చేసిందేమీ లేకపోయినా గొప్పలు మాత్రం చెప్పుకొంటున్నదన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు యరమాసు కోటేశ్వరరావు, గడిపూడి విశ్వనాథం, బొల్లా పేరయ్య, గోరింట్ల హనుమంతరావు, గద్దె మస్తాన్‌రావు, ఒత్తుల వెంకటేశ్వర్లు, బోడెపూడి వెంకటేశ్వర్లు, అమృతపూడి కోటయ్య, గ్రామపార్టీఅధ్యక్షులు తిరువీధి రవిశంకర్, గుర్రం సుబ్బారావు, బాబు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్‌పుస్తకాలను అందజేస్తున్న దాతలు

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- టీడీపీ బీసీ నాయకుడు గంగాదర్‌యాదవ్

పెట్లూరివారిపాలెం (నరసరావుపేట రూరల్), ఫిబ్రవరి 22: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని టీడీపీ బీసీ నాయకుడు కొక్కెర గంగాధరయాదవ్ కోరారు. నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెంలో మండల పరిషత్ బీసీ ప్రాథమిక పాఠశాలలో వాసవి సేవాసమితి విద్యానిధి కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.

కార్యక్రమంలో వాసవి సేవాసమితి విద్యానిధి కమిటీ చైర్మన్ గౌరు శ్రీనివాసరావు, కోశాధికారి దోగిపర్తి నాగేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజర్ చీతిరాల చంద్రకుమార్, గ్రామ పెద్దలు మేకల మురళి మోహన్ టీడీపీ బీసీ నాయకులు కొక్కెర గంగాదర్‌యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో నూతన ఉత్సవ విగ్రహాల సంప్రోక్షణ



మతుకుమల్లిలో ప్రత్యేక అలంకరణలో సీతారాములు

మతుకుమల్లి (శావల్యాపురం) ఫిబ్రవరి 22: మండలంలోని మతుకుమల్లి తూర్పు బజారులోని సీతాకోదండరామస్వామి దేవాలయంలో సీతారామలక్ష్మణుల నూతన ఉత్సవ విగ్రహాల సంప్రోక్షణ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు పాల్గొని సీతారామలక్ష్మణులకు పాలాభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలు, పూలమాలలతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ పూజారి పాపరాజు పవన్‌కుమార్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పంచామృతాభిషేకాలు నిర్వహించి దేవాలయం ప్రాంగణంలో విఘ్నేశ్వరుడి వాయుప్రతిష్ట చేశారు. భక్తులు స్వామివార్లకు అర్చనలు, అభిషేకాలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు, సాయంత్రం రామాలయంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు.



రామాలయంలో ప్రతిష్ఠించిన విఘ్నేశ్వరుని విగ్రహం

బోసుబొమ్మ సెంటర్‌లో కోడెదూడ మృతి

వినుకొండటౌన్, ఫిబ్రవరి 22: పట్టణంలోని పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్‌లోని రోడ్డుపై కోడెదూడ మృతిచెందింది. రోడ్డుపై చెత్తాచెదారంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థపదార్థాలు తినడటంతో ఊపిరి ఆడక గోవులు మృతిచెందడం ఇటీవల పరిపాటిగా మారింది. పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్‌లో కోడెదూడ మృతిచెందడంపై స్థానికులు గురువారం మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన వెంటనే అధికారులు మృతిచెందిన కోడెదూడను ట్రాక్టర్ సాయంతో తరలించారు. అధికారులు స్పందించి రోడ్డుపై సంచరిస్తున్న ఆవులను యజమానులకు అప్పగించి వాటి ప్రాణాలను రక్షించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

గణపవరంలో ఇండిక్యాష్ ఏటీఎంలో చోరీకి యత్నం



గునపాలతో పగలగొట్టిన ఏటీఎం

నాదెండ్ల, ఫిబ్రవరి 22: మండలంలోని గణపవరంలోని పెంటాల శివ గెస్ట్‌హౌస్ ప్రాంతంలో ఉన్న టాటా ఇండిక్యాష్ ఏటీఎంలో గురువారం తెల్లవారు జామున చోరీకి యత్నించారు. ఏటీఎం మిషన్‌ను గునపాలతో పగలగొట్టే యత్నం చేశారు. కంపెనీలో కార్మికులుగా పనిచేసే వారు డబ్బులు కోసం ఏటీఎంకు వచ్చి ఈ విషయాన్ని పోలీసులకు సమాచారాన్ని అందించారు. గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఈ ప్రయత్నం చేసినట్టు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ఏటీఎంలో చోరీకి యత్నించిన వ్యక్తి ఈ చోరీలకు పాల్పడినట్టు పోలీసు విచారణలో తేలింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు నిందితుడిని బుధవారమే పోలీసులు అదుపులోకి తీసుకొని రాత్రివేళ వదిలివేయటంతో మరలా ఏటీఎంలో చోరీకి యత్నించాడని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వరుస దొంగతనాలతో ఆందోళన

గణపవరంలో దుకాణాల్లో వరుస దొంగతనాలు జరుగుతుండటంతో దుకాణదారులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలోని బొడ్డురాయి సెంటర్‌లోని బెంగుళూరు బేకరీలో మంగళవారం అర్ధరాత్రి రేకులను తొలగించి బేకరీలో ఉన్న రూ.5వేలు నగదుతో పాటు విలువైన చాక్లెట్లు, బిస్కెట్లను చోరీచేశారు. రెండు రోజుల క్రితం కూడా హరికృష్ణ అనే వ్యక్తికి చెందిన చిల్లర దుకాణంలో చోరీ జరిగింది. అదేవిధంగా ఇటీవల బాలయ్య, విజయ భాస్కర్‌రెడ్డిలకు చెందిన దుకాణాల్లో రేకులు తొలగించి చోరీలకు పాల్పడ్డారు. ఈ విషయంపై పోలీసులు దృష్టి సారించాలని కోరుతున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

ప్రజలకు సేవ చేసేందుకే వలంటీర్ వ్యవస్థ

- ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

రొంపిచర్ల, ఫిబ్రవరి 22: ప్రజలకు సేవ చేసేందుకు వలంటీర్ వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసినట్టు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన రొంపిచర్ల జడ్పీ పాఠశాలలో వలంటీర్లకు వందనం, నాలుగో విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి వలంటీర్లు వారికి కేటాయించిన ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలను వివరించి వారికి అందేలా చేస్తున్నారని తెలిపారు. ప్రతినెల మొదటి తేదీన పింఛన్లను అందజేస్తున్నారని తెలిపారు. అనంతరం మండలానికి సంబంధించి నాలుగో విడత ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీ రవి శంకర్‌రెడ్డిని కలసిన దిశ డీఎస్పీ

నరసరావుపేట లీగల్, ఫిబ్రవరి 22: ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో ఒంగోలు టీటీసీ నుంచి నరసరావుపేట దిశ పోలీసు స్టేషన్ డీఎస్పీగా బదిలీ అయిన ఎం.సుధాకరరావు గురువారం పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మట్లాడుతూ మహిళలపై జరిగే నేరాలను నియంత్రించాలన్నారు. పోక్సో కేసుల్లో విచారణ త్వరగా జరిగేలా చూడాలన్నారు. నిందితులకు శిక్ష పడేలా చేసి బాధితులకు భరోసా కల్పించాలన్నారు. ఇటువంటి నేరాలు అదుపులో ఉండేలా కౌన్సెలింగ్‌లు నిర్వహించాలని సూచించారు.

మూడు వార్డుల్లో బీజేపీ పోరు బాట

చిలకలూరిపేట, ఫిబ్రవరి 22: పట్టణంలోని 9, 18, 19 వార్డుల్లో గురువారం బీజేపీ పోరు బాట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేంద్రంలో మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి ప్రజలకు వివరించారు. పోరు బాట కన్వీనర్ పీ మహేష్, కో-కన్వీనర్ వెంకట శ్రీనివాసకుమార్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు జయరామిరెడ్డి, మల్లెల శివనాగేశ్వరరావు, కొత్తూరి బ్రహ్మానందం, బండారు నాగరాజు, అన్నపురెడ్డి లక్ష్మణ్, నెల్లూరి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్స్ సాధించిన వికాస్ విద్యార్థులు

చిలకలూరిపేట, ఫిబ్రవరి 22: స్థానిక పెదనందిపాడు రోడ్డులోని వికాస్ స్కూల్ విద్యార్థులు అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్ టెస్ట్‌లో గోల్డ్‌మెడల్స్ సాధించినట్టు స్కూల్ డైరెక్టర్ దండా పవన్‌కుమార్, దండా రోజశ్రీ గురువారం తెలిపారు. ఈ మెడల్స్ పొందిన వారిలో 4వ తరగతి విద్యార్థి పవిత్ర, 5వ తరగతి విద్యార్థులు రమ్య, హిమస్రావిక, దుర్గాభవానీ, సుజల్ చర్యన్ ఉన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించి గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు.

శతాధిక వృద్ధురాలు తిరుపతమ్మ మృతి

యడ్లపాడు, ఫిబ్రవరి 22: మండల కేంద్రమైన యడ్లపాడు గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు పోపూరి తిరుపతమ్మ (102) బుధవారం రాత్రి మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐదు తరాల కుటుంబ సభ్యులను చూసిన ఆమె 1922లో జన్మించిందన్నారు. ఆమెకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇద్దరు సంతానం కాగా వారికి కూడా మనుమళ్ళు మునిమనుమళ్ళు ఉన్నారు. 102 ఏళ్ళ వయస్సులోనూ ఆమె ఎంతో ఆరోగ్యంగా ఉన్నారు. అంతేగాకుండా తుదిశ్వాస విడిచే వరకు ఆమె తన పనులను తానే ఇతరుల సాయం లేకుండా చేసుకుందని తెలిపారు. భర్త వెంకటేశ్వర్లు 20ఏళ్ళ క్రితం మృతిచెందాడు.



తిరుపతమ్మ ఆలయం ధర్మకర్త ఆంజనేయులుకు విరాళాన్ని అందజేస్తున్న టీడీపీ నాయకులు

ఆలయ నిర్మాణానికి ప్రత్తిపాటి ఫౌండేషన్ విరాళం

యడ్లపాడు, ఫిబ్రవరి 22: యడ్లపాడు బోయకాలనీ (చెన్నకేశవపురం)లో నూతనంగా నిర్మించిన లక్ష్మీతిరుపతమ్మ సమేత గోపయ్యస్వామి ఆలయానికి ప్రత్తిపాటి ఫౌండేషన్ రూ.50వేలు విరాళం అందించింది. మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సూచన మేరకు గురువారం ఆలయ ధరకర్త వి.ఆంజనేయులుకు మండల తెలుగు దేశం పార్టీ నాయకుల ద్వారా విరాళం మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కె.సాయిబాబు, నాయకులు పి.రత్తయ్య, ప్రసాద్, నాగేశ్వరరావు, జి.హరిబాబు, యు.సీతారామయ్య, బలరాం తదితరులు పాల్గొన్నారు.

కోటేష్ కుటుంబానికి మల్లెల ఆర్థికసాయం

సంతపేట(యడ్లపాడు), ఫిబ్రవరి 22: యడ్లపాడు మండల కోట పంచాయతీ శివారు గ్రామం సంతపేటకు చెందిన బోరుగడ్డ కోటేష్ అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు మట్టిఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థికసాయాన్ని సోదరుడు మల్లెల కోటేశ్వరరావు ద్వారా వారికి అందజేశారు. కార్యక్రమంలో పెద్దబాబు, పఠాన్ రెహ్మాన్‌ఖాన్, బశల కృష్ణ, ఎం నరసింహారావు, కె వీరబ్రహ్మం, టి.గోవిందు, వి.కోటయ్య, వై.చిన్న, పి.నాగరాజు, బి.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.